జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
ఆదివారం 23-11-2025 పేజీలు : 13

**టికెట్ల కోసం పోటీ పార్టీలలో అంతర్గత సమీకరణలు ఉధృతం**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి )

నవంబర్ 22: రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి ఉత్సాహం మరింత ఉరకలు వేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ గ్రామాల నుంచి నగరాల వరకూ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. శాసనసభ, లోక్‌సభ ఎన్నికలతో పోల్చితే స్థానిక ఎన్నికల్లో కనిపించే రాజకీయ చైతన్యం పూర్తి భిన్నం. ఎందుకంటే 'ఫేస్ టు ఫేస్' ఎన్నికలుగా పరిగణించే ఈ స్థానిక సంస్థల పోరాటంలో ప్రజలు అభ్యర్థులను ప్రత్యక్షంగా పరిశీలించి తీర్పు ఇస్తారు. అందుకే పార్టీలు కూడా అభ్యర్థుల ఎంపికను అత్యంత సున్నిత అంశంగా పరిగణిస్తూ వ్యూహాలు మార్చుకుంటున్నాయి.

టికెట్ల కోసం పోటీ పార్టీలలో అంతర్గత సమీకరణలు ఉధృతం

పార్టీల్లో ఇప్పటికే టికెట్ల కోసం పోటీ గరిష్ట స్థాయికి చేరింది.

గ్రామపంచాయతీలలో సర్పంచ్ పదవుల కోసం పలువురు ఉత్సాహం చూపిస్తుండగా,మున్సిపల్ వార్డుల్లో యువ నాయకులు ముందుకు వస్తున్నారు.అధికారపార్టీ లోపలే కాకుండా ప్రతిపక్ష పార్టీల్లో కూడా లోబంధాలు బహిరంగమవుతున్నాయి. టికెట్ రాకపోతే పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్న నాయకుల సంఖ్య కూడా పెరుగుతోంది.అలాగే స్థానిక ఎన్నికల్లో ప్రధానస్రవంతి రాజకీయాలకు దూరంగా ఉన్న స్వతంత్ర అభ్యర్థులు కూడా బలమైన పోటీదారులుగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

మిగతా 13లో...




# స్థానిక సంస్థల ఎన్నికల హోరాహోరీ

- గ్రామాల నుండి పట్టణాల వరకూ రాజకీయ మంటలు - షెడ్యూల్ ఎప్పుడైనా ప్రకటించే అవకాశం - పార్టీల వ్యూహాలు, ప్రజల అంచనాలు, ప్రభుత్వ ఏర్పాట్లు పూర్తి వేగంలో

# చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కీలక బాధ్యతలు

## కరీంనగర్ డిసిసి అధ్యక్షుడిగా నియామకం



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 22( ప్రజాజ్యోతి)**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ అధిష్టానం మరో కీలక నిర్ణయం తీసుకుంది. చొప్పదండి శాసనసభ్యులు (ఎమ్మెల్యే) మేడిపల్లి సత్యంను కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులుగా నియమిస్తూ ప్రకటించింది. ఎమ్మెల్యేగా గెలిచిన కొద్ది నెలల్లోనే జిల్లా పార్టీ పగ్గాలు అప్పగించడం ద్వారా ఆయనకు పార్టీలో ఉన్న ప్రాధాన్యత, యువ నాయకత్వంపై అధిష్టానానికి ఉన్న విశ్వాసం స్పష్టమవుతున్నాయి.? కాంగ్రెస్‌లో చురుకైన పాత్ర పోషించిన మేడిపల్లి సత్యం, ముఖ్యంగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా ఆయన సేవలు పార్టీకి సుపరిచితం. ఇటీవల జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో చొప్పదండి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఘన విజయం సాధించిన ఆయన, జిల్లాలో పార్టీ బలోపేతానికి ఈ కొత్త బాధ్యతలను స్వీకరించనున్నారు. డిసిసి అధ్యక్షుడిగా మేడిపల్లి సత్యం నియామకం జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని చెప్పవచ్చు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సారథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, జిల్లా స్థాయిలోనూ పటిష్టమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలు, రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**సంతోషంలో కాంగ్రెస్ శ్రేణులు**

మేడిపల్లి సత్యం నియామకంపై చొప్పదండి నియోజకవర్గంతో పాటు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఓ విద్యార్థి నాయకుడు, తొలిసారి ఎమ్మెల్యే అయిన వ్యక్తికి డిసిసి అధ్యక్షుడి పదవి దక్కడంపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నియామకం ద్వారా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా ప్రజల్లోకి వెళ్తుందని నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.. పార్టీ అధిష్టానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికుల నైపుణ్యం.. రాష్ట్ర మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక

- అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం
- ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

# ఘనంగా భాజపా జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**గంభీరావుపేట నవంబర్ 23 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా రథసారధి రెడ్డబోయిన గోపి అన్న 50వ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో గంభీరావుపేట పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వాల వైఫల్యాల పట్ల రైతుల పట్ల ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు ఉద్యమాలు చేస్తూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అన్నా అంటే నేనున్నానని భరోసానిస్తూ బరోసరిస్తున్న వ్యక్తి గోపి వారికి శ్రీరామచంద్రుని యొక్క కృపా కటాక్షాలు ప్రసాదించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వజిత్ హుస్సేన్ నాయకులు గంట అశోక్ పత్తి స్వామి స్వామి రాజు గౌడ్ నాగరాజు గౌడ్ నత్యనారాయణ మండల ఉపాధ్యక్షులు ఎలేందర్ డాక్టర్ సత్యనారాయణ రాజు దుర్గేష్ స్వామి చంద్రం యాదవ్ దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ ఇప్పుడు శ్రీనివాస్ చారి శ్రీనివాస్ మురళి గౌడ్ దేవరాజు సత్యం బాలయ్య రాకేష్ రమేష్ నవీన్ రాజేష్ తిరుపతి స్వామి తిరుపతి పుల్య నాయక్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి

**రిజర్వేషన్ పై ఆశావాహులు ఎదురుచూపులు**




**ఎలిగేడు నవంబర్ 22 ( ప్రజా జ్యోతి):** గ్రామాల్లో ఇప్పటికే మొదలైన ఎన్నికల సందడి ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసిన విషయం తెలిసిందే. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం ముందు అడుగులు వేస్తుంది. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు నిర్ణయించుకున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 200 యూనిట్లు వరకు ఉచితంగా విద్యుత్, మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతుల రుణమాఫీ అమలు చేశారు. నూతన రేషన్ కార్డులు ఇప్పటికీ పంపిణీ చేశారు. ఎన్నికల నగారా మోగేలోపు. మరో పథకానికి కూడా శ్రీకారం చుట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. గ్రామాల్లో బరిలో నిలిచే ఆశవాహులంతా. తన గ్రామ రిజర్వేషన్ల కోసం ఎదురుచూస్తున్నారు. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజలకు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లే ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు బిఆర్ఎస్, బిజెపి పార్టీ నేతలు ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపిస్తూ ఇచ్చిన హామీలను నిరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందాని చెప్పుకుంటూ ప్రజల ముందుకు ఓట్లు అడిగేందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ ఈసారి స్థానిక ఎన్నికలకు చాలా రసవత్తరంగా జరగనున్నాయని చెప్పుకోవచ్చు. త్వరలో జరగబోయే ఎన్నికల సందర్భంగా ప్రతి ఒక్కరిలో ఉత్కంఠ నెలకొంది ఆశావాకులకు రిజర్వేషన్లు అనుకూలంగా వస్తాయా లేదని అని వేచి చూడాల్సిందే.

# విద్యార్థుల జీవితాలను మార్చేది పుస్తక పఠనం

**జిల్లా విద్యాశాఖ అధికారి మొండయ్య**



**చొప్పదండి, నవంబర్ 22(ప్రజా జ్యోతి):** విద్యార్థుల జీవితాలను మార్చేసేది పుస్తక పఠనమనీ, తను చిన్నప్పుడు ఒక స్వచ్ఛంద సంస్థ ద్వారా అందుకున్న పుస్తకం ద్వారానే రాసిన ప్రతి పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించి ఈ స్థాయికి ఎదిగానని జిల్లా విద్యాశాఖ అధికారి మొండయ్య అన్నారు. చొప్పదండి మండలం రుక్మాపూర్ జడ్పీహెచ్ఎస్ లో శనివారం మ్యాథమెటికల్ సెలబ్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ నలుమాచు లింగయ్య, శివలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ వారు పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ తో పాటు మ్యాథ్స్ ఫండమెంటల్ బుక్ ఇవ్వడం శుభపరిణామని అన్నారు. ఈ పుస్తకం విద్యార్థులకు డిగ్రీ వరకు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో చదువుకు సహాయం చేయడానికి చాలామంది ముందుకు వస్తున్నారని, విద్యార్థులు చేయాల్సిందల్లా ఉన్నత లక్ష్యాలు కలిగి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అదేవిధంగా ట్రస్ట్ సభ్యులు, జిల్లా ప్రధాన ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు నలుమాసు సుదర్శనం మాట్లాడుతూ ఇదే పాఠశాలలో విద్య అభ్యసించి ఈ స్థాయికి చేరుకున్నామని, ఈరోజు సమాజానికి కొంత ఇచ్చే స్థాయికి ఎదిగామని, మీరు కూడా ఆ రకంగా ఇచ్చే స్థాయికి ఎదగాలని సూచించారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు, ముత్తారం మండల విద్యాధికారి నలుమాసు హరి ప్రసాద్ మాట్లాడుతూ జీవితంలో గణితం చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, గణితంలో ఉత్తమ ఫలితాలు సాధిస్తే జీవితంలో స్థిరపడడం సులభమని పేర్కొన్నారు. చొప్పదండి మండలం విద్యాధికారి పి. మోహన్ మాట్లాడుతూ స్టడీ మెటీరియల్ ఏ కాకుండా విద్యార్థుల హాజరును ప్రోత్సహించడానికి అత్యధిక హాజరు కలిగిన విద్యార్థులకు నగదు పారితోషకం ఇవ్వడం ద్వారా విద్యార్థులకు ప్రేరణగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి కమటాల రామ్మోహన్ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధిస్తే తగిన సహాయం అందించడానికి ట్రస్ట్ ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. ట్రస్ట్ అధ్యక్షులు నలుమాసు రాజేశం మాట్లాడుతూ స్వంత గ్రామం మీద అభిమానంతో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ట్రస్ట్ సభ్యులు అరుణ్ విద్యార్థులకు పదవ తరగతి తర్వాత ఎలాంటి పరీక్షలు రాయవచ్చనే విషయాన్ని వివరంగా తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దినకర్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ద్వారా పిల్లలకి అందించిన మెటీరియల్ ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేయడానికి కృషి చేస్తామని తెలియజేస్తూ ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వేణుగోపాల్, గణేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు

**మండల వ్యవసాయ అధికారి సందీప్**

**రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి**



**కోనరావుపేట: నవంబర్.22(ప్రజా జ్యోతి):** రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి సందీప్ హెచ్చరించారు.రబీ సీజన్ సాగు పై వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామ రైతు వేదికలో శనివారం డీలర్లకు, రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు. అలాగే లైసెన్సులను రెన్యూవల్ చేసుకోవాలని, ప్రతి షాపులో విత్తనాల ధరలు, స్టాక్‌కు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పకుండా రషీదు తీసుకోవాలని తెలిపారు. రైతులు లైసెన్స్ పొందిన దుకాణాల నుండే విత్తనాలను కొనుగోలు చేయాలని విత్తన రకం, సంబంధిత బిల్లును తీసుకొని బిల్లులను పంటకాలం పూర్తి అయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎ ఈ ఓ పద్మ, డీలర్లు పాల్గొన్నారు.

# బాధితులకు రామకృష్ణ సేవా సమితి ఆపన్న హస్తం

**చొప్పదండి, నవంబర్ 22(ప్రజా జ్యోతి):** చొప్పదండి మున్సిపాలిటీ





పరిధిలో రెండు కుటుంబాలు, ఇంటికి ఆధారమైన వారి కుమారులు బైరి శంకర్, సూర విజయ్ లను కోల్పోవడంతో వారికి రామకృష్ణ సేవా సమితి దాతల ద్వారా దహన సంస్కారాలకు ఇటీవల ఆర్థిక సహాయం అందించింది. కాగా విజయనగరం వీధిలో నివాసముండే శంకర్ తల్లి రామమ్మ అనే వృద్ధ మహిళకు, బిసి క్వార్టర్స్ లో నివాసం ఉంటున్న విజయ్ కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులు అందించడానికి దాతలు ముందుకు వచ్చారు. దాతలు రోడ్డవేణి శ్రీనివాస్, నలుమాచు రఘుకుమార్, దూస రామస్వామి స్పందించి వారి కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేయడానికి సమితి తో సంప్రదించి ఆర్థిక సహాయం ప్రకటించారు. అందులో భాగంగా రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య, ఉడుత శంకరయ్య ఇరు కుటుంబాలకు నిత్యవసర సరుకులు శనివారం అందజేశారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ

**కోనరావుపేట: నవంబర్.22(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం




పల్లిమక్త గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరలను శనివారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తామని ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిద్రవేణి ప్రభాకర్ నాయకులు జాగిరి శంకర్ గౌడ్ ఎనగంటి నాగేందర్ మోకనపెల్లి బాలరాజు కదిరే ప్రతాపరెడ్డి ప్రత్యేక అధికారి పంచాయతీ కార్యదర్శి రాజయ్య ఐకెపి సిఏ వామ మహిత మహిళా సంఘ సభ్యులు ఉన్నారు.

## బాల్య వివాహాల పై అవగాహన సదస్సు



ఎలిగేడు నవంబర్ 22 (ప్రజా జ్యోతి): ఎలిగేడు మండల కేంద్రంలో శనివారం గ్రామ మహిళ సమైక్య కార్యాలయంలో బాల్య వివాహాల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వివోఏ మాట్లాడుతూ బాలల వివాహాలు చట్టరీత్య నేరమని అలాంటి కట్నాలు జరగకుండా జాగ్రత్త తీసుకోవాలని బాల్య వివాహాల పై సమీష్టంగా పనిచేయాలని బాలల హక్కులు పరిరక్షణ ,భద్రత ,విద్యలో తనదండ్రులు బాధ్యతలు నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏవో ఏ కౌసల్య అంగన్వాడి టీచర్లు మహిళలు పాల్గొన్నారు.

## ధర్నాను జయప్రదం చేయండి

**వ్యవసాయ కార్మిక సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్**



కరీంనగర్ టౌన్, నవంబర్ 22 (ప్రజాజ్యోతి):కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26వ తేదీన కలెక్టరేట్ ముందు జరగబోయే ధర్నాలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ బుర్రి ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ముకుందలాల్ మిశ్రా భవన్లో జరిగిన సంఘము ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోట్లుగా మార్చి కార్మికుల పనిగంటలు పెంచి శ్రమ దోపిడీ చేయడం కోసం కుట్ర పన్నింది అన్నారు. అదేవిధంగా దేశ సంపద ను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడానికి తమ అధికారాన్ని అంతా వినియోగిస్తుందని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి తలొగ్గి మన దేశంలోని రైతాంగానికి నష్టం చేకూర్చే విధంగా అమెరికా నుండి దిగుమతులపైన 12 శాతం సుంకాన్ని తగ్గించిందని, ఇది వ్యవసాయ రంగాన్ని మొత్తం సంక్షోభములోకి నెట్టే ప్రమాదం ఉంది. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకుండా వ్యవసాయ రంగానికి ఉన్న ఇన్పుట్ సబ్సిడీ మొత్తం తగ్గించి, కార్పొరేట్ సంస్థలకు వ్యవసాయ రంగాన్ని అప్పజెప్పేందుకు రంగం సిద్ధం చేస్తుందన్నారు. ధర్నాకు వేల సంఖ్యలో ప్రజానీకం హాజరై బిజెపి ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలను తెప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కవ్వంపల్లి అజయ్ ,వడ్ల రాజు జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య పరీక్షలు

కొనరావుపేట: నవంబర్.22(ప్రజా జ్యోతి): కొనరావుపేట మండలం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలోని విద్యార్థులకు డా,,వేణుమాధవ్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల గురించి చలికాలంలో తీసుకునే జాగ్రత్తల గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సూపర్వైజర్ రషీద్ ఎమ్ ఎల్ హెచ్ పి అరుణ్ చందు హెస్టల్ హెల్త్ అసిస్టెంట్ గణేష్ ఆశా వర్కర్ కళావతి పాల్గొన్నరు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో కురుమల సత్తా చాటాలి

**కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కడారి అయిలన్న**



కరీంనగర్ టౌన్ నవంబర్ 22( ప్రజాజ్యోతి): శనివారము రోజున జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు కడారి అయిలన్న మీడియాసమావేశం లో మాట్లాడుతు తెలంగాణలో అత్యధిక జనాభా గల కురుమలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశమున్న ప్రతి పార్టీలో, ప్రతి చోట వార్డ్ మెంబర్, సర్పంచ్ , యం పి టి సి, జడ్పిటిసి, మరియు యం పి పి వరకు అవకాశం ఉన్న ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో పోటీకి సిద్ధం కావాలన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం ఉన్న కురుమలు అన్ని రంగాలలో అన్ని వర్గాలకు దీటుగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. గతంలో రాజకీయంగా, విద్యాపరంగా, ఉద్యోగాల్లో చాలా వెనుకబడి ఉన్న కురుమలు నేటి యువత విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాలలో అన్ని వర్గాలకు ధీటుగా, సమానముగా ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రభుత్వానికి మనం చెల్లిస్తున్న పన్నుల వాటాను ప్రభుత్వ నుండి కుల పరంగా కాని, వృత్తి పరంగా కాని సాధించుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. దానికి పునాదే రాజకీయ పదవులన్నారు. మన కులవృత్తి అయిన గొర్రెల పెంపకం రోజురోజుకు సరియైన వసతులు లేక క్షీణిస్తున్నందున నేటి కురుమ యువత వృత్తికి దూరమవుచున్నందున అన్ని రంగాలలో ముందుకెళ్లాల్సిన అవసరం ఉన్నదన్నారు.

# అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం

**మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలి**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బోయినపల్లిలో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ**



బోయినపల్లి, నవంబర్ - 22 (ప్రజా జ్యోతి ) : అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.బోయినపల్లి రైతు వేదికలో మహిళా ఉన్నతి.తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు. జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, నూతన రేషన్ కార్డులు ఇస్తున్నామనిసన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఎక్కడైతే మహిళలు సంతోషంగా ఉంటారో ... ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఆ దిశగా ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ ఆకాంక్షించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు సురేందర్ రెడ్డి, దుర్గారెడ్డి, డీఆర్డీఓ శేషాద్రి, తహసీల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీఓ జయశీల, ఏపీఎం, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్పార్క్ కుంగ్ ఫు అకాడమీలో దేహదారుఢ్య పరీక్షలు



సిరిసిల్ల టౌన్ నవంబర్ 22(ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణంలో స్థానిక సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో శనివారం స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ సిరిసిల్ల మాస్టర్ వోద్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వందమందికి దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ ఆఫ్ ఇండియా గోదావరిఖనికి చెందిన అధ్యక్షులు మాస్టర్ రాజేశం హాజరయ్యారు. అలాగే ట్రెజరర్ మాస్టర్ సయ్యద్ యాకూబ్ వరంగల్, మాస్టర్ రాములు, ఖదీర్, సాజిద్, మాస్టర్ రాజేశం దేహదారుఢ్య పరీక్షల కార్యక్రమానికి ముఖ్య పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ రాజేశం జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. దేహదారుఢ్య పరీక్షలు ఎల్లో బెల్ట్ నుండి బ్లాక్ బెల్ట్ వరకు పరీక్షలు నిర్వహించారు. కుంగ్ ఫు లో విద్యార్థిని, విద్యార్థులు చేసిన విన్యాసాలు, కటాస్, హ్యాండ్ మూమెంట్స్, నాంచాక్, డబల్ నాంచాక్, స్టిక్, స్వార్డ్, టోన్ఫా ఫిట్ లు చాలా అద్భుతంగా ప్రదర్శించడం జరిగింది. వివిధ రకాల బెల్టులు పొందిన వారిలో బ్లాక్ బెల్ట్ విభాగం జోగ్రిగల వేణు, గజ్జెల శ్వేదిక, లింగం శ్లోక, కంచర్ల శ్రీనిక, కొండ శ్రీరామ్ లు బ్లాక్ బెల్ట్ సాధించారు. బ్రౌన్ బెల్ట్ విభాగంలో కోడం చైతన్య, గౌతమ్, ఆనంద్, జావ్వాజీ అభిమన్యు, అజయ్ సాయి, జయసాయి, గౌరవ్, యుతిక, శ్రీతిక్, ఎల్లే ప్రణవి, అస్లాం, కౌశిక్ లు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికుల నైపుణ్యం.. రాష్ట్ర మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక

**-అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం**

**-ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ – 22 (ప్రజా జ్యోతి):** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులు తమ కష్టం, నైపుణ్యంతో తయారు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరలు రాష్ట్రంలోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని మహిళలకు జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో మహిళా ఉన్నతి.తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తున్నామని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వారి ఆర్థిక ప్రగతితో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యంతో పథకాలకు రూపకల్పన చేస్తున్నారని పేర్కొన్నారు.జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. చీరలు మన సంస్కృతి, ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయమే కాకుండా సిరిసిల్లలో 130 మ్యాక్స్ సొసైటీలు, 6000 మంది కార్మికులకు ఉపాధి లభించదని వెల్లడించారు.అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. అర్హులైన మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18- 59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని, రూ. రెండు లక్షల వరకు రుణ బీమా, రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 5560 మంది ఎస్ హెచ్ జీల్లో చేరారని తెలిపారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు స్వరూపారెడ్డి, విజయ, సాబేర బేగం, రాణి, చైర్మెన్ రాములు నాయక్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.



# పంచ పరివర్తనతో సమాజంలో మార్పు

**ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు**



**కరీంనగర్ టౌన్, నవంబర్ 22( ప్రజాజ్యోతి):** శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పిలుపునిచ్చిన పంచ పరివర్తన్ విషయాలు సమాజంలో పరివర్తన తీసుకురావడానికి ఎంతగానో దోదపడతాయని , పంచ పరివర్తన్ తో సమాజంలో మార్పు , చైతన్యం పరివర్తన వస్తుందని ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు సీఏ నిరంజనాచారి, పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రోజున గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని పలు దేవాలయాల వద్ద స్వయం సేవకులు, ఆర్ఎస్ఎస్ బాధ్యులు ముందుగా పూజలు నిర్వహించి , గృహ సంపర్క్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రోగ్రాం లో భాగంగా ఆయా ప్రాంతాల్లో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ బాధ్యులు సీఏ నిరంజనా చారి, పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి లు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్లు పూర్తి పూర్తిచేసుకుని, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక సంస్థగా రూపుదిద్దుకుందని తెలిపారు. సంఘం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి సమాజంలో పెరిగిందన్నారు. ఆ దిశలోనే ఆర్ఎస్ఎస్ ప్రతి ఇంటికి చేరుకోవడానికి గృహ సంపర్క్ అభియాన్ పేరిట కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నేటి నుండి నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వయంసేవకులు గడప గడపకు వెళ్లి పంచ పరివర్తన్ విషయాలు సామాజిక సమరత, కుటుంబ ప్రబోధన్ , పర్యావరణ పరిరక్షణ, సంస్కృతి , సాంప్రదాయాలు, పౌర నియమాలు అనే ఐదు విషయాలు, ప్రాముఖ్యత గురించి సవివరంగా తెలియజేస్తారన్నారు. సమాజంలో పరివర్తన తీసుకురావడానికి ఐదు విషయాలను పరిగణలోకి తీసుకొని ఆచరించినట్లయితే సమాజంలో మార్పు, చైతన్యం , పరివర్తన వస్తుందన్నారు. ముఖ్యంగా గత 100 సంవత్సరాలుగా సంఘము సమాజ పరివర్తన అనే మహా యజ్ఞాన్ని నిరంతరాయంగా హిందూ సంఘటన తో కొనసాగిస్తుందన్నారు . సంపూర్ణ సమాజాన్ని సంఘటితం చేయడం కోసం ఆర్ఎస్ఎస్ చేస్తున్న కృషి కి సమాజంలోని అన్ని వర్గాలు తోడ్పాటు అందించి నప్పుడే దేశం ఉన్నత స్థితికి చేరుకుంటుందని తెలిపారు.

# గ్రామ చెరువులో చేపల విత్తనాలు విడుదల - వెంకట్రావుపల్లి లో సేవా కార్యక్రమం

**ముస్తాబాద్,నవంబర్ 22( ప్రజా జ్యోతి ):** వెంకట్రావుపల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో చేపల విత్తనాలను గ్రామ చెరువులో విడుదల చేశారు. గ్రామ అభివృద్ధి, చేపల ఉత్పత్తి పెంపుదల లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ రాజు సార్ గ్రామ శాఖ సభ్యులు రాజిరెడ్డి, లక్ష్మణ్, నరేష్, అలాగే సొసైటీ మెంబర్స్ నర్సింలు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.చేపల విత్తనాల నాటకం ద్వారా గ్రామస్థులకు ఆర్థికంగా కూడా లాభం చేకూరుతుందని పాల్గొన్న ప్రముఖులు తెలిపారు.



# విజన్ హైస్కూల్‌లో ఎల్లో కలర్ వేడుకలు




**కరీంనగర్ రూరల్,నవంబర్ 22,ప్రజాజ్యోతి:** శనివారం స్థానిక రేకుర్తిలోని విజన్ హై స్కూల్ లో ఎల్లో కలర్ వేడుకలను కిడ్స్ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్కూల్ కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ హాజరయ్యారు,పసుపు రంగు ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ, విద్యార్థులు అందరూ యెల్లో కలర్ దుస్తులు ధరించి, పాఠశాల ఆవరణను పసుపు పూలు, బెలూన్లతో అందంగా అలంకరించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ మాట్లాడుతూ రంగుల పట్ల చిన్నారుల్లో అవగాహన పెంపొందించే ఉద్దేశంతో ఇలాంటి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు,ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సందవేణివెంకట్,ప్రిన్సిపాల్,ఉపాధ్యాయునిఉపాధ్యాయులు,విద్యార్థిని,విదా ్యర్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి మహిళలందరికి ఇందిరా మహిళా శక్తి చీరలు

**-ఎవరు అధైర్య పడవద్దు -మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య**






**కొనరావుపేట: నవంబర్.22(ప్రజా జ్యోతి) :** అర్హులైన మహిళలందరికీ ఇందిర మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని ఎవరు అధైర్య పడవద్దని కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో ముఖ్య అతిథిగా హాజరైన తహసిల్దారు వరలక్ష్మి ఎంపీడీవో స్నిగ్ధ పాల్గొని ఇందిర మహిళా శక్తి చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య మాట్లాడుతూ కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వ పథకాలు అమలు చేశారని వివరించారు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వారం రోజులకే మహిళలకు ఉచిత ప్రయాణ బస్సు సౌకర్యం కల్పించిందని తెలిపారు అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తో పాటు 500 కె గ్యాస్ సిలెండర్ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఆరిఫ్ పాషా కార్యదర్శి అభిలాష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కచ్చకాయల బాలరాజు నీరటి సంజీవ్ దొబ్బల దేవయ్య సుంకరి రెడ్డి బుర్ర జ్యోతి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల గంగయ్య బాలరాజు ప్రభాకర్ రవి శ్రీనివాస్ సురేష్ కనుకయ్య కృష్ణ ప్రసాద్ ఎర్రవెల్లి విజయ్ అంజయ్య సందీప్ రవి మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లాలో జాగృతిని బలోపేతం చేస్తాం

**ప్రజా సమస్యల పరిష్కారానికి జాగృతి పనిచేస్తుంది.**

**జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్**



**కరీంనగర్ టౌన్, నవంబర్ 22( ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లాలో జాగృతి మండలాల వారిగా కమిటీల ఎన్నికలను త్వరలోనే పూర్తి చెయ్యాలని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.అన్ని వర్గాలను కలుపుకొని జాగృతి కమిటీలు ఎన్నుకోవాలని వారు అన్నారు.శనివారం నగరంలోని జాగృతికార్యాలయంలో జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతానికి త్వరలోనే జిల్లాలో అన్ని మండల కమిటీలు పూర్తిచేయాలని ఆయా కమిటీల ఎన్నికల కోసం అన్ని మండలాలకు ఇంచార్జ్ లను నియమించడం జరిగిందని వారు అన్నారు.మండల ఇంచార్జ్ లు ఉన్న నాయకులు రేపటి నుండి వారికి కేటాయించిన మండలాలకు వెళ్ళి అయా మండలాల్లో ఉన్న జాగృతి పాత, కొత్త నాయకులను కలుపుకొని మండలాల, గ్రామాల వారీగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రజలు పడుతున్న దీర్ఘకాలిక ఇబ్బందులను సమస్యలు తెలుసుకుని జిల్లా జాగృతికి నివేదించాలని వారు అన్నారు. గ్రామాలలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులను, కుల సంఘాల నాయకులను, స్వచ్ఛంద సంస్థలలో పనిచేసే నాయకులను, సమాజ హితం కోసం ఆలోచించే మేధావులను, మహిళలను, విద్యార్థులను, యువకులను కలిసి వారి ఆలోచనలను, సూచనలు, సలహాలను తీసుకుని జాగృతి బలోపేతానికి కృషి చెయ్యాలని వారు అన్నారు. మండలంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం పనిచేసి మంచి కమిటీల ఎన్నుకునే బాధ్యతలు కూడ ఇప్పుడు మండల ఇంచార్జ్ లపైన ఉంటుందని వారు అన్నారు.అనంతరం మండల ఇంచార్జ్ లనునియమించారు.చొప్పదండిరంగరవేణిలక్ష్మణ్.చిగురుమామిడి -వేంకలతిరుపతి.తిమ్మాపూర్ గుండేటి తిరుపతి, యాకూబ్మానకొండూర్ కొత్తూరు రఘు, హుస్సేన్, వంగల విరాచారి,రామడుగు- అంకం శివరాణి,సంగీతారెడ్డి,గంగాధర- శ్రీరాముల రమేష్, గర్షకుర్తి విద్యాసాగర్.గన్నేరువరం - గాలిపెల్లి రత్నాకర్, దుర్శేట్టి లక్ష్మణ్,హుజురాబాద్ - బుడిగె పర్శారం గౌడ్,జమ్మికుంట- పెండ్యాల మహేశ్,శంకరపట్నం -చంటి శ్రీనివాస్సైదాపూర్ -రాజ్ కుమార్, సురేందర్ రెడ్డిఇల్లందకుంట -ఎండి సల్మా, పోతల రూప, బండ అశోక్,వీణవంక- కుతాడి శ్రీనివాస్కరీంనగర్ అపర్ణ, రోజా రెడ్డి, నౌశీన్.కొత్తపల్లి -ఎంఏ రాజీ, పుసాల పవన్లు నియామకమయ్యారు.

## ఎల్ ఓ సి మంజూరు చేపించిన

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ,నవంబర్22 ప్రజా జ్యోతి:** వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన బండ భూలక్ష్మి అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి 2,50,000 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.


CHIEF MINISTER'S OFFICE

# బీసీ రిజర్వేషన్ల సాధనకు బీసీ వర్గాలు ఐక్యంగా పోరాడాలి

**- బీసీ జేఏసీ ముస్తాబాద్ మండల కన్వీనర్ తోట ధర్మేందర్**



**ముస్తాబాద్,నవంబర్ 22( ప్రజా జ్యోతి ):** మనమెంతో మనకు అంత" అనే నినాదంతో బీసీ రిజర్వేషన్ల సాధన కోసం మరోసారి ఉద్యమం అవసరమైందని బీసీ జేఏసీ ముస్తాబాద్ మండల కన్వీనర్ తోట ధర్మేందర్ తెలిపారు. జనాభాలో 50 శాతం కంటే ఎక్కువ ఉన్న బీసీ వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 23 శాతం మాత్రమే రిజర్వేషన్లు కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో బీసీ వర్గాలను తీవ్ర నిరాశకు గురి చేసిందని ఆయన పేర్కొన్నారు.2011 జనాభా ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా, అదే సంవత్సరం జనాభా ప్రాతిపదికగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం న్యాయసమ్మతమని ధర్మేందర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ ఉద్యమం బలహీనపడడంతో ప్రభుత్వ స్పందన కూడా తగ్గిపోయిందని ఆయన తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్కు ముందే ప్రభుత్వం హామీ ఇచ్చిన 42% రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ జేఏసీ తరఫున ధర్మేందర్ డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లోనే ఇలాంటి పరిస్థితి ఉంటే, భవిష్యత్తులో చట్టసభలలో బీసీల ప్రాతినిధ్యం మరింత తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రిజర్వేషన్ల ద్వారానే సాధ్యమవుతాయని పేర్కొంటూ, గ్రామ%-%గ్రామాన బీసీ విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, మహిళలు ఐక్యంగా కదిలే సమయం వచ్చిందన్నారు. బేషజాలు పక్కనపెట్టి అన్ని బీసీ సంఘాలు, నాయకులు ఒకే వేదికపై ఐక్యంగా బీసీ రిజర్వేషన్ల సాధనకు కృషి చేయాలని ధర్మేందర్ పిలుపునిచ్చారు.

# గొర్రెల పెంపకం దారులకు వెన్నుదన్నుగా నిలవండి

**సహకార సంఘానికి మంచి పేరు తీసుకురండి.**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్ టౌన్,నవంబర్ 22 (ప్రజాజ్యోతి):** గొర్రెల పెంపకం దారుల కు వెన్నుదన్నుగా నిలుస్తూ కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా యూనియన్ తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలువాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం యూనియన్ నూతన కమిటీ చైర్మన్ భాష వేణి మల్లేష్ యాదవ్ తో పాటు సభ్యులు హైదరాబాదులో వెలిచాల రాజేందర్ రావు ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావ్ నూతనంగా ఎన్నికైన చైర్మన్ తో పాటు సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్రావు మాట్లాడుతూ గొర్రెల పెంపకం దారుల సంఘానికి ప్రభుత్వం నుంచి పథకాలు ఇతరత్రా నిధులు పెద్ద మొత్తంలో మంజూరు అయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గొర్ల పెంపకం దారుల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు కరీంనగర్ జిల్లాకు పెద్ద సంఖ్యలో అందేలా సంబంధిత మంత్రి వాకటి శ్రీహరి తోనూ ప్రత్యేకంగా చర్చిస్తానని పేర్కొన్నారు. గొర్రెల పెంపకం దార్ల సమస్యల పరిష్కారానికి సహకార సంఘం చైర్మన్, సభ్యులు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. మీ పరిధిలో పరిష్కారం కానీ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సంఘం నిబంధనలకు అనుకూలంగా బాధ్యత యుతంగా పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమ సంఘంగా మంచి పేరు తీసుకురావాలని రాజేందర్రావు సూచించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం యూనియన్ నూతన కమిటీ చైర్మన్ భాష వేణి మల్లేష్ యాదవ్ తో పాటు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగింటి ఆడపడుచులకు సర్కారు సారే

**-గంగాధర లో ఇందిరమ్మ చీరల పంపిణీ- మహిళలే కేంద్రంగా సంక్షేమ పథకాలు అమలు: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**





**గంగాధర నవంబర్ 22:(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని గంగాధర మండలం మధుర నగర్ గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్ లో శనివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు మహిళలకు చీరలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... మహిళలే కేంద్రంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. మహిళలకు నాణ్యమైన చీరల పంపిణీ వారి ఆత్మ గౌరవానికి తోడ్పాటున అందిస్తుందని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి ఆడపడుచుకు ఇందిరా మహిళా శక్తి చీరను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి ఆర్డర్లు ఇవ్వడం ద్వారా చేనేత కార్మికులకు చేతినిండా ఉపాధి దొరికిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన నాణ్యమైన చీరలను చూసి ఆడపడుచులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన 31 మంది లబ్దిదారులకు రూ. 31,03,596 రూపాయలవిలువైనకల్యాణ లక్ష్మి చెక్కులు, 34 మంది లబ్దిదారులకు రూ. 8,57,500 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ, పిడీ వి. శ్రీధర్, స్పెషల్ ఆఫీసర్ తిరుపతి రావు, ఏడీఆర్డీఓ రవి కుమార్, డిపీఎం వేణుగోపాల్, ఏపీఎం పల్లెల కుమారస్వామి, తహశీల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో డి. రాము, ఎంపీవో ప్రత్యూష, గిర్దవార్లు రజినీకాంత్ రెడ్డి, సంతోష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు. నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు పురుమల్ల మనోహర్,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులురామిడిరాజిరెడ్డి,బూరుగుగంగన్న,రేండ్లరాజిరెడ్డి,గుజ్జులబ ాపురెడ్డి,మంత్రి మహేందర్,గరిగంటి కరుణాకర్,బొంగని సాయన్న,పౌల్,,వంగల శ్రీనివాస్,ముద్దం నగేష్, కనకట్ల తిరుపతి,అట్లశేఖర్,,దోమకొండమహేష్,దీకొండమధు,జితేందర్,కడ ారి కుమారస్వామి,బీర్ల ఆనంద్,పొత్తూరి ప్రభాకర్,మ్యాక వినోద్,కోలాపురి లక్ష్మణ్,పెద్దోళ్ల రాజేశం,గడ్డం అంజయ్య, గంగాధర ప్రవీణ్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం

**- హుజురాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం - కేటీఆర్ కు ఫార్ములా ఈ రేసింగ్ కేసు భయం పట్టుకుంది - కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ఓడితల ప్రణవ్**




**హుజురాబాద్, నవంబర్ 22, ప్రజా జ్యోతి :**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల తీర్పు తెలంగాణ పల్లెల్లో పునరావృతం కాబోతుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గతంలో కంటే భిన్నంగా ఇంద్రమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మొదలు పెట్టామని, 18 సంవత్సరాలు నిండిన ఆడబిడ్డలందరికీ ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని మహిళా శక్తి ద్వారా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా సన్నరకం ధాన్యానికి బోనస్ కోసం 200 కోట్ల నిధులు విడుదల చేశామని ఆయన అన్నారు. రైతుల సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు. కెసిఆర్, కౌశిక్ రెడ్డి ఇంటి నుండి కళ్యాణ లక్ష్మికి నిధులు కేటాయించడం లేదని, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ విషయంలో ప్రోటోకాల్ గురించి నీతులు చెప్పే కౌశిక్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ఫోటో లేకుండా చెక్కులు ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. కేసుల విషయంలో టిఆర్ఎస్ నాయకులు మేకపోతు గాంబిర్యాన్ని ప్రదర్శిస్తున్నారని అన్నారు. కేటీఆర్ కు ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసు భయం పట్టుకుందని ఆయన అన్నారు. క్యాబినెట్ ఆమోదం లేకుండానే సొంతంగా 50 కోట్ల పైచిలుకు ధనాన్ని కేటాయించడం చట్ట విరుద్ధం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఈ కేసు విషయంలో కేటీఆర్ విచారణకు హాజరైన సమయంలో లొట్టాఫీసు కేసు అని ఇప్పుడు గవర్నర్ కేసుకు అనుమతిస్తే ఎందుకు భయపడుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో స్కాములు చేశారని, ఒక్కొక్కటిగా బయటపడుతుంటే ఇప్పుడు భయపడుతున్నారని ఆయన తెలిపారు. బిజెపి నాయకులు బండి సంజయ్, ఈటెల రాజేందర్ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం కాదని హుజురాబాద్ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. బిజెపి ప్రభుత్వం రైతుల విషయంలో మొసలి కన్నీరు కారుస్తుందని అన్నారు. చిత్తశుద్ధి ఉన్న పార్టీగా కాంగ్రెస్ పార్టీ రైతులకు బోనస్ అందజేశామని తెలిపారు. మతం పేరుతో రాజకీయాలు చేయడం కాదని, అభివృద్ధిపై దృష్టి సారించాలని హితువు పలికారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలే కాంగ్రెస్ పార్టీ గెలుపుకు దోహదపడతాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి కార్యకర్తలు సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, నాయకులు సొల్లు బాబు, యేముల పుష్పలత, ఎర్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# హామీ ఇచ్చాడు-నెరవేర్చాడు


**- గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి రూ. 5 కోట్లు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం**

**- ఫలించిన ఎమ్మెల్యే కృషి**


**- మాటలో కాదు...చేతల్లో చూపిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**-హర్షం వ్యక్తం చేస్తున్న గంగాధర ప్రజలు**





GOVERNMENT OF TELANGANA
ABSTRACT
Budget Estimates 2025-26 - Budget Release Order for Rs. 5,00,00,000/- to COLLEGIATE EDUCATION, HOD Orders - Issued
FINANCE (EBS.IV) DEPARTMENT
BRO No. 1653 Dated. 14-11-2025
Read the following:
G.O.Ms.No.59, Finance (BG.I) Department, dt. 30-03-2001
G.O.Ms.No.55, Finance (BG) Department, dt. 30-03-2025
U.O.No.567/CE/A1/2024, Higher Education (CE) Department, dt. 27-10-2025
C.No.3367768/136/A2/HE/2025, Finance (EBS-IV) Department, dt. 13-11-2025
ORDER:
[illegible]
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
K. HARITHA
SPECIAL SECRETARY TO GOVERNMENT
To
HIGHER EDUCATION, SECRETARIAT DEPARTMENT
COLLEGIATE EDUCATION, HOD
[illegible]
// FORWARDED BY ORDER //
SECTION OFFICER.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT
Higher Education Department - Collegiate Education - Budget Estimates 2025-26 - Budget Release order for an amount of Rs.5,00,00,000/- (Rupees Five Crore only) to Collegiate Education, HOD - Orders - Issued.
HIGHER EDUCATION (CE) DEPARTMENT
G.O.Rt.No.185 Dated:22.11.2025
Read the following:-
1. From the CCE, Hyd Lr No.CCE-GDCS/NGDC/11/2024-NGDC,Dt:12.07.2024 & 13.8.2025.
2. G.O.Ms.No.39, Higher Education (CE) Department, Dt. 18.10.2025.
3. BRO.No.1653, Finance (EBS.IV) Department, dated:14.11.2025.
ORDER:
[illegible]
2. The Commissioner of Collegiate Education, Hyderabad shall take necessary action in the matter, accordingly.
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
N.SRIDHAR
PRINCIPAL SECRETARY TO GOVERNMENT (FAC)
To:
The Commissioner of Collegiate Education, Hyderabad.(w.e)
The Pay & Accounts Officer, Telangana, Hyderabad.
The Director of Treasuries and Accounts, Telangana, Hyderabad.
The Accountant General, Telangana, Hyderabad.
Copy to:
The Finance (EBS.IV) Department.
SF/SC.
//FORWARDED::BY ORDER//

**గంగాధర నవంబర్ 22: (ప్రజా జ్యోతి):**
విద్యతోనే అభివృద్ధి సాధ్యం, ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి అవకాశం లభిస్తుంది. విద్యార్థులు తాము కన్న కలలను సాకారం చేసుకోవడానికి విద్య ఒక ఆయుధంగా ఉపయోగపడుతుంది. ఉన్నత విద్యావంతుడైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ విషయాన్ని చక్కగా గుర్తించారు. గంగాధర మండలం తో పాట చుట్టు ప్రక్కల మండలాలకు చెందిన పేద మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచన చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు ఆవశ్యకతను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చొప్పదండి నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయించారు. దీంతో ఇక్కడి విద్యార్థుల 20 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. డిగ్రీ కళాశాల మంజూరు చేయించితే, సరిపోలేదని, కళాశాలకు సొంత భవనం ఉండాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిర్ణయానికి వచ్చారు. మళ్లీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సొంత భవన నిర్మాణానికి రూ. 5 కోట్లను మంజూరు చేయించారు. గతంలో ఎందరో ఎమ్మెల్యేలు వచ్చారు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయిస్తామని హామీలు ఇచ్చారు. వారి హామీలు హామీలుగానే మిగిలిపోయాయి. కానీ తాను ఇచ్చిన హామీని మరచిపోకుండా గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయించారు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుతోపాటు, అంత భవన నిర్మాణానికి రూ. 5 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు చొప్పదండి నియోజకవర్గ ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తాయి.

# అతివలు అన్నిరంగాల్లో ముందుండాలి

**చీరల పంపిణీలో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి**

**తిమ్మాపూర్ నవంబర్ 22 ( ప్రజాజ్యోతి ):**
అతివలు అన్నిరంగాల్లో ముందుండాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం



పని చేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను జిల్లా అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ తో కలిసి ఆయన మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పాటుపడుతున్నదని చెప్పారు. ఆర్థికంగా బలోపేతమయ్యేలా వారిని ప్రోత్సహిస్తున్నదన్నారు. స్వయం సహాయ సంఘాల ద్వారా మహిళలను కోటీశ్వరులను చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తున్నదని, ఆ క్రమంలో స్వయం సహాయక సంఘాలను ఆర్థిక పరిపుష్టి కల్పిస్తున్నదన్నారు. మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పట్టణాల్లో దినసరి కూలీ పనులు చేసుకునే మహిళలకు, షాపుల్లో పని చేసుకునే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం నెలకు 1500 వరకు ఖర్చు ఆదా అవుతుందని ఆయన చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని ఆయన విమర్శించారు. ఏ వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట పేదలను బీఆర్ఎస్ సర్కార్ మోసం చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నదన్నారు. అయినప్పటికీ ప్రతిపక్షాలు ఇందిరమ్మ ఇళ్ల దశలవారీగా బిల్లుల చెల్లింపు విషయంలో విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. కొత్త రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేకపోయారని ఆయన ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ పాలనతో కాంగ్రెస్ పాలను బేరీజు వేసుకుంటే ప్రజలకు ఎవరి పాలన మంచిదో విదితమవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రజలు ప్రతిపక్షాల మాటలకు మోసపోవద్దని, అన్ని విధాలుగా మంచి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉప ముఖ్యకార్యనిర్వహణాధికారి టి.పవన్ కుమార్, మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి,తహసీల్దార్ విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, సాయిరి దేవయ్య, బోళ్ల మురళీధర్, మ్యాడ తిరుపతిరెడ్డి, వాల అంజుత్ రావు, నాగిశెట్టి రాజయ్య, కనుకం కుమార్, బాకారపు రమేశ్, చలిగంటి ఓదెలు, సహదేవ్,గొల్లెన కొమురయ్య,బి.శ్రీధర్, శ్రీకాంత్, మడుపు ప్రేమ్ కుమార్, కోంద్ర సురేష్, ఇర్ఫాన్, శ్యాంకుమార్, కవిత,దూలం దేవేంద్ర, తమిశెట్టి రాజేశ్,బుర్ర చంద్రాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు భాగంగా

**నోట్ బుక్కులు పెన్నులు స్వీట్స్ పంపిణీ**

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 22 (ప్రజా జ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ ,గొల్లపల్లి ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థి విద్యార్థులకు భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి జన్మదినం వేడుకలలో శుక్రవారం పాఠశాలల్లో నోటుబుక్కులు, పెన్నులు ,స్వీట్స్ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమాన్ని భగవాన్ సత్య సాయి సేవా మండలి బొప్పాపూర్ నిర్వహించారు.



## గడ్డివానిపల్లి లో ఇందిరమ్మ చీరాల పంపిణీ



**జమ్మికుంట, నవంబర్22( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం గడ్డివానిపల్లి లో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జన్మదినం సందర్భంగా ఇందిరమ్మ చీరాలను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ పంపిణీ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతీ ఒక్కరికి న్యాయం చేకూరుస్తున్నామన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు 2500 చొప్పున అందించనున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గడ్డి శ్రీనివాస్,కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పోక్సో కేసుల్లో 60 రోజుల్లో ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలి

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం**

కరీంనగర్ క్రైం,నవంబర్ 22,ప్రజాజ్యోతి:పోక్సో కేసులను



అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని 60 రోజుల్లోపే ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అ ది, కా ం ు ల క ు ఆదేశించారు.శనివారం సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చిన్నారులపై జరిగే నేరాలను ఏ విధంగానూ సహించబోమని స్పష్టం చేశారు,పోక్సో కేసుల్లో ఆలస్యం బాధితుల న్యాయ ప్రక్రియపై ప్రభావం చూపుతుందని,అందుకే విచారణ అధికారులు తక్షణమే సాక్ష్యాలను సేకరించి, ఫోరెన్సిక్ రిపోర్టులు, వైద్య పరీక్షలు, సాక్షుల వాంగ్మూలాలు పొందడంలో వేగం చూపాలని సూచించారు.అదే విధంగా పిల్లల రక్షణ కోసం స్కూల్స్, కాలనీలు, హాస్టళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కూడా సూచించారు.పెండింగ్ కేసుల పరిష్కారం, రోడ్డు భద్రత, గంజాయి నిర్మూలనపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు,మొబైల్ రికవరీ పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు,హిట్ అండ్ రన్ కేసుల్లో బాధితులకు పరిహారం అందేలా చూడాలని రౌడీ షీటర్లపై డేగకన్ను.. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం?నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు,?రేషన్ బియ్యం, ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని అన్నారు,ప్రతి శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో శ్రమదానం చేసి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని. స్టేషన్ టెర్రస్ పై గడ్డి, చెత్త లేకుండా చూసుకోవాలని మల్కానాలో సీజ్ చేసిన వాహనాలకు ట్యాగింగ్ చేసి, ఆయుధాలు, ప్రమాదకర వస్తువులను భద్రంగా ఉంచాలని సూచించారు,ఈసమావేశంలోఅడిషనల్‌డీసీపిభీంరావు(ఏ.ఆర్.),ఏ సీ పీ లు వెంకటస్వామి, యాదగిరిస్వామి, మాధవి, శ్రీనివాస్,,జి,వేణుగోపాల్,విజయకుమార్,వాసాల సతీష్ లతో పాటు ఇన్‌స్పెక్టర్లు,ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## చెంచు శీలం లక్ష్మయ్య కుటుంబానికి బియ్యం అందజేత

**ఆర్.ఎంపి .వైద్యుడు డాక్టర్ యు. కుమార్**

కాల్వ శ్రీరాంపూర్.నవంబర్ 22.(ప్రజా జ్యోతి)ఃకాల్వ శ్రీరాంపూర్.



మండల కేంద్రానికి చెందిన. శీలం లక్ష్మయ్య. ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని. డాక్టర్ యు కుమార్. శనివారం రోజున. పరామర్శించి సంతాపం. వెలబుచ్చారు. 25 .కిలోల బియ్యాన్ని .అందజేసి. మానవత్వాన్ని .చాటుకున్నారు. ఈయన వెంట. సెంచు. కులస్తులు ఉన్నారు.

# కరీంనగర్‌లో పసికందు విక్రయ యత్నం భగ్నం

**-రూ.5 లక్షలకు అమ్మకానికి పెట్టిన తల్లి-ముఠాను అరెస్టు చేసిన టూ టౌన్ పోలీసులు**

**కరీంనగర్ క్రైం,నవంబర్ 22,ప్రజాజ్యోతి:** పేగు తెంచుకు పుట్టిన బిడ్డను తల్లి ఐదు లక్షలకు అమ్మేందుకు చేసిన యత్నాన్ని కరీంనగర్ టూ టౌన్ పోలీసులు భగ్నం చేశారు. వివరాల్లోకి వెళితే%ూ% ఏడు రోజుల పసికందును విక్రయానికి ప్రయత్నిస్తున్నారన్న సమాచారం మేరకు టూ టౌన్ పోలీసులు మెరుపుదాడి నిర్వహించారు. పేదరికం, భర్త వదిలేసాడన్న కారణంతో కన్నతల్లే బిడ్డను అమ్మకానికి పెట్టడం, దానికి మధ్యవర్తులు సహకరించిన ఘటన నగరంలో కలకలం రేపింది.వైజాగ్ కు చెందిన శీలం సాయిశ్రీ (22) అనే మహిళకు భర్తతో విబేధాలు రావడంతో గర్భిణిగా ఉన్న ఆమెను హైదరాబాద్ కు చెందిన స్నేహితులు అభినవ్, హీనా ఆశ్రయం కల్పించారు.నవంబర్ 14న సాయిశ్రీ గాంధీ ఆసుపత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే, సాయిశ్రీ ఆర్థిక పరిస్థితిని ఆసరాగా చేసుకున్న అభినవ్, హీనా.బిడ్డను పోషించడం కష్టమని, ఎవరికైనా అమ్మితే డబ్బులు వస్తాయని ఆమెను నమ్మించారు.ఇందుకు సాయిశ్రీ ఒప్పుకోవడంతో, హీనా తనకు తెలిసిన పల్లవి, భవాని అనే మధ్యవర్తుల ద్వారా కరీంనగర్ లో బేరం కుదుర్చుకున్నారు.రూ. 5 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్న ముఠా, నవంబర్ 20న కారులో (అశోక్ అనే డ్రైవర్ తో) కరీంనగర్ చేరుకున్నారు. స్థానిక పెళ్లిళ్ల బ్రోకర్ భవాని సూచన మేరకు నగరంలోని ఆర్య ఆసుపత్రి వద్దకు వెళ్లి బిడ్డను కొనుగోలుదారులకు చూపించారు. అయితే అక్కడ డబ్బుల విషయంలో గొడవ జరగడం, అనుమానాస్పదంగా



వ్యవహరించడాన్ని గమనించిన ఓ ఆటో డ్రైవర్ వెంటనే 'డయల్ 100'కు సమాచారం అందించారు.?పోలీసులు అప్రమత్తం కావడంతో భయపడిన ముఠా అక్కడి నుండి పరారయ్యేందుకు ప్రయత్నించింది. నిందితులను కిసాన్ నగర్ పెళ్లిళ్ల బ్రోకర్ భవాని ద్వారా రూ. 5 లక్షలు నగదు తీసుకుంటుండగా, కరీంనగర్ టూ టౌన్ పోలీసులు ఎస్ఐ జె. అరుణ్ బృందం దాడి చేసి వారిని పట్టుకున్నారు.నిందితుల వద్ద నుండి పసికందును రక్షించి, విక్రయానికి తీసుకున్న నగదును రూ.5 లక్షలను, కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తల్లి సాయిశ్రీ, మధ్యవర్తులు హీనా, అభినవ్, భవాని, కారు డ్రైవర్ అశోక్ తదితరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్ నందు సదరం / యూ.డి.ఐ.డి క్యాంపుల నిర్వాహణ

**-జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), నవంబర్ -22:** పెద్దపల్లి జిల్లాలో ప్రతినెల సదరం/యూ.డి.ఐ.డి క్యాంపుల నిర్వాహణ రామగుండం,గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్ నందు పారదర్శకముగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి నెల వారిగా జిల్లాలో 21 కేటగరీలకు సంబందించిన దివ్యాంగులకు ఆయా తేదిలలో సదరం/యూ.డి.ఐ.డి. క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని,పెద్దపల్లి జిల్లాలో నవంబర్-2025 నెలకు సంబందించి,తేది:26 నవంబర్ న శారీరక వికలాంగులకు,28 నవంబర్ న చెవిటి వారికి,29 నవంబర్ కళు ్ళ,దృష్టి లోపం గల వారికి క్యాంపులు నిర్వహించబడుతుందని పెద్దపల్లి జిల్లాలో కొత్తగా వికలత్వం సంబందించి మీ సివా నందు సదరం/ యూ.డి.ఐ.డి. నమోదు చేసుకున్న, రెన్యూవల్ గురించి నమోదు చేసుకున్న వారు, మీకు 'ఏ' తేదిన రమ్మని సమాచారము,ఫోన్‌వచ్చినవారుఆయాతేదిలలో సదరం/యూ.డి.ఐ.డి క్యాంపునకుమీ వికలత్వమునకు సంబందించిన పూర్తి సమాచారంతో క్యాంపునకు హాజరు కావలని, క్యాంపునకు హాజరు అయిన తదుపరి సంబందిత దృవీకరణ సర్టిఫికెట్ (యూ.డి.ఐ.డి.)కార్డు మీ ఇంటి అడ్రస్ వివరములకు పోస్టు ద్వార వస్తుందని తెలిపారు.ఎవరైన మధ్యవర్తులు,హాస్పిటల్ సిబ్బంది,ఇతర సిబ్బంది, మిమ్ములను డబ్బులు, ఇతర ఏ విధముగానైనా ప్రలోభాలకు గురి చేసి సర్టిఫికెట్ వచ్చేల చేస్తామని మిమ్ములను సంప్రదిస్తారో అట్టి వారి వివరాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా గ్రామీణాభివృద్ధిసంస్థపెద్దపల్లిరూమ్:నెంబర్.201నందువారివివరాలు అందించగలరని,క్యాంపుకు వచ్చే దివ్యాంగులకు సంబంధం లేని వ్యక్తులు సదరం క్యాంపు ఆవరణలో పలుమార్లు కనిపించినచో ఆ వ్యక్తుల వివరాలు పోలీసు శాఖకు చర్య నిమిత్తం సమాచారం ఇవ్వబడుతుందనిజిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని ఆ ప్రకటనలో తెలిపారు.

## డిసెంబర్ 5 లోగా టెక్నికల్ కోర్స్ పరీక్షలకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా (ఇంచార్జ్) విద్యాశాఖ అధికారి శారద**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్ -22:** డిసెంబర్ 5 లోగా టెక్నికల్ కోర్స్ పరీక్షలకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని (ఇంచార్జ్) జిల్లా విద్యాశాఖ అధికారి శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ఎగ్జామినేషన్స్ సంచాలకులు టెక్నికల్ కోర్స్ పరీక్షలు జనవరి, ఫిబ్రవరి 2026 సంబంధించి లోయర్, హైయర్ గ్రేడ్ డ్రాయింగ్, టైలరింగ్ ఎంబ్రాయిడరీలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గుర్తించబడిన కేంద్రాలలో నిర్వహించబడతాయని తెలిపారు. 7వ తరగతి పరీక్షలు ఉత్తీర్ణులైన అభ్యర్థులు లోయర్ గ్రేట్ పరీక్షకు హాజరు కావడానికి అర్హులని, లోయర్ గ్రేట్ టెక్నికల్ పరీక్ష లేదా దీనికి సమానమైన ఉత్తీర్ణత సాధించిన వారు సంబంధిత ట్రేడ్ లో హయ్యర్ గ్రేడ్ పరీక్షకు హాజరు కావడానికి అర్హులని తెలిపారు. టెక్నికల్ కోర్స్ పరీక్షలకు హాజరు కావాలనుకునే అభ్యర్థులు ఆన్ లైన్ లో అధికారిక వెబ్ సైట్ లో డిసెంబర్ 5, 2025 లోగా దరఖాస్తు చేసుకుని అట్టి డౌన్ లోడ్ చేసిన సమాచారము సంబంధించిన ఫారం లు సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని, (ఇంచార్జ్) జిల్లా విద్యాశాఖ అధికారి శారద ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నూతనంగా నిర్మిస్తున్న. తహసిల్దార్ . కార్యాలయం. పరిశీలన

**పంచాయతీ రాజ్. డి ఈ పద్మ.**

**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్.22. (ప్రజా జ్యోతి)ః** కాల్వ శ్రీరాంపూర్. మండల కేంద్రంలో. నూతనంగా నిర్మిస్తున్న. తహసిల్దార్ కార్యాలయాన్ని. పంచాయతీ రాజ్ .డి ఈ. పద్మ శనివారం రోజున



పరిశీలించారు. ఆమె వెంట.ఏ. ఈ.నాగరాజు. సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలి

## 9స్కూళ్లలో 263మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**చిగురుమామిడి నవంబర్ 22 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు వెళ్లాలని,10వేల పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడమే గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ లక్ష్యమని ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ తెలిపారు.హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని 9జిల్లా పరిషత్ హై స్కూల్,కేజీబీవీ,మోడల్ స్కూల్ లలో పదవ తరగతి చదువుతున్న 263మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మోడల్ స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పి రాములు,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కే సుజాత,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేతులమీదుగా శనివారం విద్యార్థులకు అందించారు అందించారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ సెక్టార్లలో చదివే ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల కోసం నిరంతరము కొనసాగుతున్న మధురమ్మ ట్రస్ట్ సేవలు వెలకట్టలేమని తెలిపారు.ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ సెక్టార్లలో చదువుతున్నటువంటి పదవ



తరగతి విద్యార్థులకు 2011సంవత్సరం నుండి పరీక్ష ప్యాడ్లు అందిస్తున్నామన్నారు.ఈ విద్యా సంవత్సరము 10,000 పరీక్ష ప్యాడ్లు ప్రభుత్వ సెక్టార్లలో చదివే విద్యార్థులకు అందించడం లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా గంగిశెట్టి మధురంబ మెమోరియల్ ట్రస్ట్ వారికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన "షీ-లీడ్స్" మహిళా పోలీసుల శిక్షణ



**కరీంనగర్ క్రైం,నవంబర్ 22,ప్రజాజ్యోతి:** జిల్లా కేంద్రంలో నిర్వహించిన "షీ-లీడ్స్" మహిళా పోలీసుల శిక్షణ కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది. మహిళా భద్రత, సైబర్ అవగాహన, చట్టపరమైన హక్కులు, ఎమర్జెన్సీ స్పందనలో మహిళా పోలీసుల సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఈ ప్రత్యేక శిక్షణను అధికారులు నిర్వహించారు.ముగింపు కార్యక్రమానికి హాజరైన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలాం మాట్లాడుతూమహిళా పోలీసు సిబ్బంది ఆధునిక నేర నివారణ విధానాలు, బాధితులకు తక్షణ సహాయం అందించే విధానాలు,కరాటే, మానసిక ఒత్తిడి, నిరసనల నిర్వహణపై అవగాహన కమ్యూనిటీ పోలీసింగ్‌లో కీలకమైన నాయకత్వ నైపుణ్యాలను 102మంది మహిళా సిబ్బంది అవగాహన చేసుకున్నారని తెలిపారు. "షీ-లీడ్స్ కార్యక్రమం ద్వారా మహిళా పోలీసుల సేవా సామర్థ్యం మరింతగా పెంపొందించడమని తెలిపారు, మనల్ని మనం రక్షించుకునే స్థితిలో ఉన్నప్పుడే ప్రజలను సమర్థవంతంగా రక్షించగలం" అని ఉద్ఘాటించారు. శారీరక, మానసిక దృఢత్వమే లక్ష్యంగా ఈ శిక్షణను రూపొందించినట్లు ఆయన తెలిపారు. కేవలం మాటల్లో కాకుండా చేతల్లో 'మేమున్నాం' అనే భరోసాను కల్పించేలా మహిళా బ్లూ కోల్ట్స్ సిద్ధమయ్యారని ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ ముగింపు కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు,ఏసీపీలు శ్రీనివాస్ జి,వేణుగోపాల్, మాధవి,కరాటే మాస్టర్ వసంత్ కుమార్,ఇతర ఇన్‌స్పెక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి. ఎమ్మెల్యే కవ్వంపల్లి

**మానకొండూర్ నవంబర్ 22 (ప్రజా జ్యోతి) :** మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ తో కలిసి ఆయన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పాటుపడుతున్నదని చెప్పారు. ఆర్థికంగా మహిళలు బలోపేతమయ్యేలా వారిని ప్రోత్సహిస్తున్నమన్నారు. స్వయం సహాయ సంఘాల ద్వారా మహిళలను కోటీశ్వరులను చేసేందుకు సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తున్నదని, ఆ క్రమంలో స్వయం సహాయక సంఘాలను ఆర్థిక పరిపుష్టి కల్పిస్తున్నదన్నారు. మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పట్టణాల్లో దినసరి కూలీ పనులు చేసుకునే మహిళలకు, షాపుల్లో పని చేసుకునే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం నెలకు 1500 వరకు ఖర్చు ఆదా అవుతుందని ఆయన చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని ఆయన విమర్శించారు. ఏ వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట పేదలను బీఆర్ఎస్ సర్కార్ మోసం చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నదన్నారు. అయినప్పటికీ ప్రతిపక్షాలు ఇందిరమ్మ ఇళ్ల దశలవారీగా బిల్లుల చెల్లింపు విషయంలో విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. కొత్త రేషన్ కార్డులు ఎందుకు



ఇవ్వలేకపోయారని ఆయన ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ పాలనతో కాంగ్రెస్ పాలను బేరీజు వేసుకుంటే ప్రజలకు ఎవరి పాలన మంచిదో అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రజలు ప్రతిపక్షాల మాటలకు మోసపోవద్దని, అన్ని విధాలుగా మంచి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉప ముఖ్యకార్యనిర్వహణాధికారి టి.పవన్ కుమార్, మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి,తహసీల్దార్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, సాయిరి దేవయ్య, బోళ్ల మురళీధర్, మ్యాడ తిరుపతిరెడ్డి, వాల అంజిత్ రావు, నాగిశెట్టి రాజయ్య, కనుకం కుమార్, బాకారపు రమేశ్, చలిగంటి ఓదెలు, సహదేవ్,గొల్లెన కొమురయ్య,బి.శ్రీధర్, శ్రీకాంత్, మడుపు ప్రేమ్ కుమార్, కోండ్ర సురేష్, ఇర్ఫాన్, శ్యాంకుమార్, కవిత,దూలం దేవేంద్ర, తమిశెట్టి రాజేశ్,బుర్ర చంద్రాకర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ మందుబాబులకు శిక్షలు విధించిన వేములవాడ మెజిస్ట్రేట్

**వేములవాడ రూరల్ నవంబర్ 22 (ప్రజా జ్యోతి ):** పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 87 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 24 మంది మందు బాబులకు జైలు శిక్షలు, జరిమానాలు,63 మందికి జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి గారు తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు వేములవాడ నవంబర్ 22 ప్రజాజ్యోతి జైలు శిక్ష, జారిన పడిన వారి వివరాలు.20 మందికి ఒక్కొక్కరికి మూడు రోజుల జైలు శిక్ష,5,000/- రూపాయలు జరిమానా ఒక్కరికి మూడు రోజుల జైలు శిక్ష,3000 రూపాయల జరిమాన ఒక్కరికి మూడు రోజుల జైలు శిక్ష,3500/- రూపాయల జరిమన ఇద్దరికి 05 రోజుల జైలు శిక్ష,ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా61 మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమాన ఇద్దరిలో ఒక్కఒక్కరికి 3500/- జరిమాన వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశాలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# .టీ కొట్టులో చాయ్ తాగుతూ...సరదాగా ప్రజలతో ముచట్టించిన ఎమ్మెల్యే సత్యం

**గంగాధర నవంబర్ 22:(ప్రజా జ్యోతి):** గంగాధర మండలం మధురనగర్ లోని ఓ ఫంక్షన్ హాల్లో శనివారం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై, కార్యక్రమం ముగించుకుని వస్తూ మధుర నగర్ లో రోడ్డు ప్రక్కన ఉన్న ఓ చిన్న టీ కొట్టులో కూర్చొని టీ త్రాగుతూ అక్కడికి టీ త్రాగడానికి వచ్చిన వారితో కూర్చొని, సరదాగా ముచట్టించరు. అక్కడే ఉన్న పరిచయస్తులను పిలిచి, మాట్లాడారు. సరదాగా ప్రజలతో కలిసిపోయిన ఎమ్మెల్యే సత్యం తీరు పలువురిని ఆనంద ఉత్సాహానికి గురిచేసింది.



# మెప్మా కార్యక్రమాలపై అర్పిలతో ప్రత్యేక సమావేశం



**జమ్మికుంట, నవంబర్22( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా కార్యక్రమాలపై అర్పిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శనివారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమిషనర్ మహమ్మద్ అయాజ్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ స్వరూప రాణి, డీఎంసీ శ్రీవాణి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెప్మాలో ఉన్న అర్పిలకు కేటాయించిన ప్రతి సంఘానికి లోన్ ఇప్పించడం, వాటిని ఎప్పటికప్పుడు చెల్లించే విధంగా చూసుకోవాలన్నారు. కరీంనగర జిల్లాలో కొన్ని అంశాలలో జిల్లాలో మొదటి స్థానంలో ఉన్నారని వారు అన్నారు. అలాగే అన్ని కార్యక్రమాలలో ముందుండాలన్నారు. అంతకుముందు పిడి గా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటి సారిగా జమ్మికుంట మున్సిపాలిటీ కి వచ్చిన స్వరూప రాణికి టి.ఎల్.ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం మెప్మా లో అర్పిగా పని చేస్తున్న అబేదభాను పలు రకాల ఫోటో ఫ్రేమ్ లను వారికి అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి ఆర్.ఎం. షేక్ మధార్, ఇంచార్జ్ టిఎంసి మల్లీశ్వరి, డిపిఎం సతీష్, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ రాజేందర్, సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, టి.ఎల్.ఎఫ్. ఓబిలు కవిత, గీత, లావణ్య, స్వర్ణ రేఖ, ఆర్పీలు, సమాఖ్యల ఓబీలు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**-వ్యాధులను అరికట్టడంలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలి**

**-బిజిల్లా వైద్య అధికారి రజిత**



**తంగళ్ళపల్లి నవంబర్ 22:(ప్రజా జ్యోతి):**
తంగళ్ళపల్లి మండలం లోని దయాగ్నొస్టిక్ సెంటర్ ను మండల కేంద్రంలో నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత. ఈ సందర్భంగా దయాగ్నస్టిక్ సెంటర్‌లో నిర్వహిస్తున్న రక్త నమూనా పరీక్షలు, సంబంధిత రిజిస్టర్‌లను పరిశీలించారు, ప్రజలకు సమయానికి, ఖచ్చితమైన నివేదికలు అందించడంలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. వ్యాధినిర్ధారణలో ఖచ్చితత్వం ద్వారా ప్రజల వ్యాధులను అరికట్టడంలో జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో ఉంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. తదుపరి, తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిరోధక టీకాల రిజిస్టర్‌లను కూడా పరిశీలించారు, చిన్నపిల్లల తల్లిదండ్రులకు టీకా కరణలపై మరింత అవగాహన కల్పించాల్సిందిగా, పిల్లలకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని మండల వైద్యాధికారి డాక్టర్ స్నేహ తో పాటు మొత్తం వైద్య సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

# వేములవాడ రూరల్ మండల సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారులి

**-9 జనరల్, 4 బీసీ, 4 ఎస్సీ స్థానాలకు కేటాయింపు**

**వేములవాడ రూరల్, నవంబర్ 22, ప్రజాజ్యోతి:**
రాబోయే పంచాయతీ ఎన్నికల కోసం వేములవాడ రూరల్ మండలంలో సర్పంచ్ స్థానాల రిజర్వేషన్లను ఖరారు చేశారు. మండలంలో మొత్తం 17 గ్రామాలకు గాను, 9 స్థానాలు జనరల్‌కు, 4 స్థానాలు బీసీలకు, 4 స్థానాలు ఎస్సీలకు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. ఈ వివరాల ప్రకారం, జనరల్ మహిళా కేటగిరీలో బొల్లారం, మల్లారం, ఫాజుల్‌నగర్ గ్రామాలు ఖరారు కాగా, జనరల్ స్థానాలుగా లింగంపల్లి, జయవరం, వట్టెంల గ్రామాలు ఉన్నాయి. బీసీ జనరల్ కేటగిరీలో హనుమాజీపేట, నమిలిగుండుపల్లి, నాగయ్యపల్లి గ్రామాలు కేటాయించారు.

బీసీ మహిళా స్థానాలుగా మర్రిపల్లి, వెంకటంపల్లి, ఎదురుగట్ల గ్రామాలు ఖరారయ్యాయి.

ఎస్సీ రిజర్వేషన్ల విషయానికి వస్తే, ఎస్సీ జనరల్ స్థానాలుగా అచ్చనపల్లి, నూకలమర్రి గ్రామాలు, ఎస్సీ మహిళా స్థానాలుగా బాలరాజుపల్లి, తూరకశి నగర్ గ్రామాలు కేటాయించడం జరిగింది. ఈ రిజర్వేషన్ల ప్రకటనతో ఆయా గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది.

# పీఓ రాజశేఖర్ నీ సన్మానించిన ఓసీ-2 మైనింగ్ స్టాఫ్



**రామగిరి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి) :**
సింగరేణి సంస్థ ఆర్జి త్రీ ఏరియా ఓసీపీ-2 నూతన ప్రాజెక్ట్ అధికారిగా జంగిటి రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించగా. శనివారం సెంటినరీ కాలనీలోని పీఓ కార్యాలయంలో ఓసీ-2 మైనింగ్ స్టాఫ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి టర్కీ టవల్ తో సత్కరించి పూలమొక్క బహుకరించి ఘనంగా సన్మానించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి సాధనలో మైనింగ్ సూపర్వైజర్ల పాత్ర అత్యంత కీలకమని, యంత్రాలు పూర్తి పనిగంటలు పనిచేసేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా పిఓ రాజశేఖర్ మైనింగ్ స్టాప్ కి సూచించారు. సంస్థ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేనేజర్ ఆవుల సంపత్ కుమార్, మైనింగ్ స్టాఫ్ సభ్యులు బత్తుల రమేష్, పెద్దపల్లి రామచందర్, కనకం రాజ్ కుమార్, మహేష్రి వెంకటేశం, శ్రీనివాస్, కుమారస్వామి, సత్యనారాయణ, ఆదాం, వంశి, తాహెరూ, కొమ్ము రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మడిపల్లి లో ఇందిరమ్మ చీరల పంపిణీ

**ప్రతి మహిళను గౌరవించడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం**

**కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివారెడ్డి**




**జమ్మికుంట,నవంబర్22( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మండలం మడిపల్లి లో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివారెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సదానందం ఆధ్వర్యంలో స్వసక్తి మహిళా సంఘాల సభ్యురాళ్లకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ప్రతి మహిళ సగౌరవంగా జీవించాలనే ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ప్రతి మహిళకు నాణ్యమైన ఇందిరమ్మ చీరల పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టని అన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అంజిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మ్యాకమల్ల అశోక్, స్వశక్తి మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సమీకృత మార్కెట్ పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 22( ప్రజాజ్యోతి):**
నగరంలోని సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ పనులను డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని అన్నారు. వినియోగదారులకు త్వరితగతిన మార్కెట్లు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులతో కలెక్టర్ మాట్లాడారు. ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు చేయించుకున్నారా అని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికుల కోసం ప్రత్యేక క్యాంపు ల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీపీ, షుగర్ వంటి దీకకాలిక వ్యాధులకు ప్రభుత్వ ఆసుపత్రిలోని ఉచిత మందులను తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ వేణుమాధవ్, ఈఈ సంజయ్ కుమార్, సానిటరీ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శించిన నాస్కబ్ చైర్మన్

**కొండూరు రవీందర్రావు గంభీరావుపేట్ నవంబర్ 23 (ప్రజా జ్యోతి)**



గంభీరావుపేట మండలంలో ముస్తఫానగర్, గంభీరావుపేట పట్టణం, లింగన్నపేట గ్రామాల్లో మరణించిన కుటుంబాలను పరామర్శించడం జరిగింది నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు మండల అధ్యక్షుడు పాపా గారి వెంకటస్వామి బండ రమేష్ మాజీ అధ్యక్షుడు దయాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా. స్వశక్తి. సంఘాల. సభ్యులకు. పంచడానికి చీరలు రెడీ



**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్. 22 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలో. గల. మహిళ స్వశక్తి .గ్రూపులో ఉన్న మహిళలకు చీరలు పంపిణీకి. సిద్ధంగా ఉన్నట్లు. వెలుగు. కార్యాలయం సీసీలు కొమురయ్య. శారద. రాజ్ కుమార్. ఎమ్మె .ఉపేంద్ర. అకౌంటెంట్. చంద్రకళ లు శనివారం రోజున. ప్రజా జ్యోతి విలేఖరికి .తెలిపారు. మండలంలో నీ అన్ని గ్రామాల్లో. మొత్తం 947 మహిళా. గ్రూపులు ఉన్నట్లు పేర్కొన్నారు. 9 వేల7 వందల మంది 52 మంది మహిళలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. వీరందరికీ. మంగళవారం నుండి. చీరలు .పంపిణీ. చేయనున్నట్లు వారు వివరించారు.

## కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్, బీజేపీ కుట్రలు

**ఈ ఫార్ములా రేస్ తో హైదరాబాద్ కు ప్రపంచ ఖ్యాతి**




**సిరిసిల్ల టౌన్ నవంబర్ 22(ప్రజాజ్యోతి):** కార్ రేస్ వ్యవహారంలో ఎలాంటి అవినీతి జరగకపోయినా, ఈ కేసును రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఇబ్బంది పెట్టడానికి కాంగ్రెస్%–%బీజేపీ కలిసి కుట్రలు పన్నుతున్నాయని శనివారం కంచర్ల రవి గౌడ్ తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కేటీఆర్ ప్రజల తరపున నిరంతరం పోరాటం చేస్తున్నారని, అదే కారణంగా ఆయనను టార్గెట్ చేస్తూ విచారణ పేరిట వేధింపులకు తెగబడుతున్నారని విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా ఈ కేసును పట్టుకుని కేటీఆర్‌ను ఇబ్బంది పెట్టే ప్రయత్నం జరుగుతూనే ఉందని తెలిపారు. కారు రేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరగలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే తెలిసినా, విచారణ పేరుతో కాలయాపన చేయడం రాజకీయ కక్షసాధన తప్ప మరేమీ కాదని అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నెంబర్ వన్ నగరంగా నిలబెట్టాలనే లక్ష్యంతో కేటీఆర్ తీసుకువచ్చిన ఈ రేసును ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయంగా మలచుకోవడమే లక్ష్యమని రవి గౌడ్ పేర్కొన్నారు. కేటీఆర్‌ను చూసి కాంగ్రెస్ ఎందుకు భయపడుతోందో ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ప్రజల కోసం నిలబడి పోరాడే నాయకుడిపై ఎన్ని కేసులు పెట్టినా ఆయన వెనుకడరని చెప్పారు. కావాలనే కేటీఆర్‌పై కక్ష కట్టి ఇబ్బంది పెడితే తెలంగాణ యువత, విద్యార్థులు ఊరుకోరని, రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని కంచర్ల రవి గౌడ్ హెచ్చరించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, కాంగ్రెస్–బీజేపీ కలిసి ఆడుతున్న ఈ నాటకం ఇక సాగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్, అనిల్ శ్రీనివాస్, సాయి వెంకటేశం శ్రీకాంత్ మహేష్ అరవింద్ రాముల ప్రతాప్ పాల్గొన్నారు.

## బాల్య వివాహా రహిత సమాజం కోసమే అవగాహన సదస్సు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), నవంబర్ 22:** మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పాలకుర్తి మండలంలోని తక్కళ్ళపల్లి, జయ్యారం గ్రామాలలో విలేజ్ ఆర్గనైజేషన్ సదస్సులో బాగంగా మహిళా సంఘ సభ్యులకు బాల్య వివాహ నిరోధక చట్టం 2006 అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 గురించి వివరించడం, బాల్య వివాహం చేసుకున్న వారికి విధించే శిక్షణ గురించి వాటి యొక్క నష్టాలను గురించి వివరించడం జరిగింది, మానవ అక్రమ రవాణా వాటి యొక్క అర్థాలను వివరిస్తూ, బేటి బచావో బేటి పడావో యొక్క ప్రాముఖ్యతను ఆడపిల్ల చదువు ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది.

18 సంవత్సరాలు నిండక ముందు పెళ్లి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలను గురించి వివరించడం జరిగింది ఒక ఆడపిల్ల పుట్టడం బ్రతకడం ఎదగడం చదవడం దాని యొక్క నినాదాన్ని వివరించడం జరిగింది.

లింగ సమానత్వం ,100, 1098, 181, 112, 14446 మొదలైన టోల్ ఫ్రీ నెంబర్ల గురించి వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వి ఏ ఓ సుకన్య, కోశాధికారులు : మాలతి, మాదవి, ఎస్ హెచ్ జి ఎస్ లు పాల్గొన్నారు.

## శివ కేశవ ఆలయ చైర్మన్ మీడిదొడ్డి శెరయ్య కుటుంబాన్ని పరామర్శించిన

**నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు**

**ముస్తాబాద్, నవంబర్ 22 ( ప్రజా జ్యోతి ):** బీఆర్ఎస్ పార్టీ నాయకులు, శివ కేశవ ఆలయ చైర్మన్ మీడిదొడ్డి శెరయ్య తల్లి ఐదు రోజుల క్రితం మృతిచెందిన నేపథ్యంలో, నేడు నాఫ్స్కాబ్ చైర్మన్ శ్రీ కొండూరు రవీందర్ రావు ముస్తాబాద్‌లోని వారి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి, దేవరాళ్ల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఎద్దండీ నర్సింహా రెడ్డి, మాజీ జడ్పీ కో–ఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్ తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంట లో హనుమాన్ జంక్షన్ కి ఏర్పాటు

**-100రోజుల్లో పూర్తి చేస్తాం-మున్సిపల్ కమిషనర్ ఆయాజ్**




**జమ్మికుంట, నవంబర్22 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి లో హనుమాన్ జంక్షన్ ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ తెలిపారు. టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు రోడ్డు కి ఇరువైపుల ఉన్న అక్రమ కట్టడాలను తొలగించారు. భవిష్యత్ లో మళ్ళీ రోడ్డు ఆక్రమణకు రావద్దని హెచ్చరించారు. 100 రోజులలో హనుమాన్ జంక్షన్ పనులను పూర్తి చేస్తామని మున్సిపల్ కమిషనర్ అన్నారు.

## ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది. శ్రీనివాస్



**వేములవాడ నవంబర్ 22 ప్రజాజ్యోతి,** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మహిళ తల్లులకు పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు ముఖ్య అతిథులుగా హాజరై మహిళలకు పంపిణీ చేశారు.

## అస్తవ్యస్తంగా డబుల్ రోడ్డు నిర్మాణం

**ప్రజా జ్యోతి కథనానికి స్పందించిన అధికారులు**



**ఎలిగేడు నవంబర్ 22 (ప్రజా జ్యోతి):** అస్తవ్యస్తంగా డబుల్ రోడ్డు నిర్మాణం ప్రజా జ్యోతి వార్తాపత్రికలు వచ్చిన కథనానికి స్పందన వచ్చింది. ఎలిగేడు మండలం లాలపల్లి నుండి ఎలిగేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాల వరకు రెండు కోట్ల 4 లక్షల రూపాయల తో నిర్మించిన బీటీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించిందని. ఎలిగేడు మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్రావు గ్రామ ప్రజలు పరిశీలించినందున. జాతీయ తెలుగు దినపత్రిక ప్రజా జ్యోతిలో నవంబర్ 19 న. ప్రచురితమైంది. ఈ కథనానికి. శనివారం రోజున పంచాయతీ రాజ్ ఎస్సీ నాయుడు ఆధ్వర్యంలో పిఆర్ ఇఈ, డిఈ ,ఏఈ లు. వేసిన రోడ్డును పరిశీలించి కొలతలు నాణ్యత వివరాలు ఎస్టిమేషన్స్ అనుగుణంగా ఉన్నాయా లేవా అని చూసి ప్రభుత్వానికి వివరాలు అందజేస్తామన్నారు.

## ఎల్ ఓ సి మంజూరు చేపించిన

**- ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్**

**వేములవాడ, నవంబర్ 22 ప్రజా జ్యోతి:** వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన బండ భూలక్ష్మి అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి 2,50,000 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తండ్రిని ఊపిరాడకుండా చేసి హతమార్చిన కుమారుడు

## గూడెం గ్రామంలో వెలుగులోకి వచ్చిన దారుణం



**ముస్తాబాద్, నవంబర్ 22( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామంలో జరిగింది సాధారణ అనుమానాస్పద మరణం కాదు, దారుణమైన కుటుంబ హత్య. గ్రామానికి చెందిన పిట్టల దేవయ్య (60, ముదిరాజ్) 11-08-2025 న తన ఇంట్లో మృతిచెందిన ఘటనపై పోలీసులు చేపట్టిన విచారణలో నిజాలు ఒక్కొక్కటిగా బయటపడ్డాయి.ప్రారంభంలో దేవయ్య శరీరంపై గాయాలు కనిపించడంతో, మృతుని తమ్ముడు పిట్టల లక్ష్మయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసును అనుమానాస్పద మరణం గా నమోదు చేశారు. అనంతరం జరిగిన పోస్ట్‌మార్టం మరియు ఎఫ్ ఎస్ ఎల్ పరిశోధనలతో దేవయ్యను ఊపిరాడకుండా చేసి చంపినట్టు స్పష్టమైంది.విచారణలో భాగంగా పోలీసులు మృతుని కుమారుడు పిట్టల చందు (42) పై అనుమానం వ్యక్తం చేసి విచారించగా, అతడు చేసిన నేరాన్ని పూర్తిగా ఒప్పుకున్నాడు. వివరాల ప్రకారంకుటుంబంలో భూమి వివాదమే మూలకారణంతండ్రి%-%కొడుకులు కూలీ పనులు చేసి జీవనం సాగించేవారు.8 ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన 2 ఎకరాల భూమిలో, అప్పులు ఎక్కువ కావడంతో కుటుంబం 1 ఎకరాన్ని విక్రయించింది.ఈ అమ్మకాలపై దేవయ్య తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ తరచూ ఇంట్లో గొడవలు పెట్టేవాడని చందు చెప్పాడు.**హత్య జరిగిన రాత్రి:**10-08-2025 రాత్రి 9:30 గంటలకు బెల్ట్‌షాప్ వద్ద మద్యం సేవించి శబ్దం చేస్తున్న దేవయ్యను చందు ఇంటికి పంపడానికి ప్రయత్నించగా, అక్కడ ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది.తండ్రి తరచూ భూమి అమ్మకం విషయం ప్రస్తావిస్తూ, ఇంట్లో గొడవలు పెట్టడంతో విసిగిపోయిన చందు, కోపావేశంలోతండ్రిని బలవంతంగా గదికి తీసుకెళ్లాడుఅక్కడ కిందపడేసిముక్కు%-%నోరు మూసి ఊపిరాడకుండా చేసి చంపేశాడుకొద్ది సేపటికే దేవయ్య కదలకపోవడంతో హత్య బయటపడకుండా ఉండేందుకు అతడిని గదిలోని మంచం మీద సహజంగా చనిపోయినట్టు ఉంచి, తాను పనిమీద వెళ్లినట్టు నటించాడు.న్యాయపర చర్యలుపూర్తి నేరాన్ని ఒప్పుకున్న నిందితుడు పిట్టల చందుపై పోలీసులు హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు.ఈ వివరాలను సిరిసిల్ల రూరల్ సి ఐ శ్రీ కె. మొగిలి, ముస్తాబాద్ ఎస్ ఐ శ్రీ %జ%. గణేష్ పత్రికా ప్రకటనలో తెలిపారు

# కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా డా. వైద్యుల అంజన్ కుమార్!



**కరీంనగర్ టౌన్, నవంబర్ 22( ప్రజాజ్యోతి):** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) కీలక నియామకాలను చేపట్టింది. ఈ క్రమంలో, కరీంనగర్ నగర కాంగ్రెస్ పగ్గాలను యువ నాయకుడు, టీపీసీసీ కార్యదర్శి అంజన్ కుమార్ ను కరీంనగ నియమిస్తూ ఏఐసీసీ అధికారికంగా ప్రకటించింది. నగర రాజకీయాలపై, ముఖ్యంగా కార్పొరేషన్ పరిధిలోని సమస్యలపై పూర్తి అవగాహన, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న అంజన్ కుమార్ కు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది.డా. అంజన్ కుమార్ గతంలో టీపీసీసీ కార్యదర్శిగా, జిల్లా కాంగ్రెస్ కమిటీలో ముఖ్య పదవుల్లో పనిచేశారు. నగరంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను చురుకుగా నిర్వహించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు.?నగరంలోని అనేక సమస్యలపై మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట కాంగ్రెస్ తరపున నిరసన ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించడంలో ఆయన ముందంజలో ఉన్నారు.?నగరంలో పార్టీ బలోపేతం, రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా ఆయన పనిచేయనున్నారు. నగర ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా కార్పొరేషన్ పాలకవర్గంపై పోరాటాన్ని ఉధృతం చేయనున్నారు.?ఈ సందర్భంగా డా. వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకముంచి ఈ బాధ్యతలను అప్పగించిన ఏఐసీసీకి, తెలంగాణ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఆయన నియామకంపై జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# చట్టాల అవగాహన అందరికీ అవసరమే

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి



**మల్లాపూర్ నవంబర్ 22,ప్రజాజ్యోతి:** ఈనాటి విద్యార్థులు,యువతతో పాటు తల్లిదండ్రులు కూడా చట్టాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిట్టూరి రత్న పద్మావతి సూచించారు.ఈ మేరకు మెట్‌పల్లి లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ"శొ%"తల్లిదండ్రులను పోషించడం ప్రతి ఒక్కరి చట్టబద్ధమైన బాధ్యత అని అన్నారు. తప్పు చేసి తర్వాత చట్టం తెలియదని చెప్పడం సరైంది కాదు అని అనడం చట్టాలపై అవగాహన లేకపోవడమే అని గుర్తు చేశారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులకు, గురువులకు గౌరవం తీసుకురావాలి" అని హితవు పలికారు.ఇందుకు ముందు పాఠశాలలో కీ.శే. రుద్ర బుచ్చిరాజం స్మారకార్థం నిర్మించిన సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించారు.చదువుల తల్లి విగ్రహావిష్కరణ తాను ఎన్నటికీ మరచిపోలేని అనుభూతి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తొలి అదనపు జడ్జి సుగాలి నారాయణ, సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, జూనియర్ జడ్జిలు నారం అరుణ్‌కుమార్, కాసుల్ల పావని, డీఎస్పీ రాములు, జిల్లా విద్యా అధికారి రాము,తహసీల్దార్ రమేష్ గౌడ్, ఎంఈవో దామోదర్ రెడ్డి,సీఐ అనిల్ కుమార్,ఎస్సైలు రాజు, కిరణ్‌కుమార్,అనిల్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు తోగిటి రాజశేఖర్,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్‌గౌడ్,ఏజీపీ అబ్దుల్ హఫీజ్,రిటైనర్ లాయర్ కాజీపేట స్రవంతి,కోరుట్ల బార్ అధ్యక్షుడు బైరి విజయ్‌కుమార్,ప్రధాన కార్యదర్శి కొంపెల్లి సురేష్,ప్రిన్సిపాల్ భూమేశ్వర్, విగ్రహ దాత రుద్ర రాం ప్రసాద్,లోక్ అదాలత్ సభ్యులు,న్యాయవాదులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవుని కృపతో ప్రజలంతా చల్లగా ఉండాలి

## మాజీ ఎంపీపీ .గోపగోని సారయ్య గౌడ్.



కాల్వ శ్రీరాంపూర్. నవంబర్. 22. (ప్రజా జ్యోతి):కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. రాయపేట్ గ్రామంలో. గల వెంకటేశ్వర స్వామి .ఆలయంలో. అయ్యప్ప స్వాముల దీక్ష కార్యక్రమంలో. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. శనివారం రోజు న. పాల్గొని ప్రత్యేక పూజలు .చేసి. అయ్యప్ప దేవుని. వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓదెల దేవస్థానం చైర్మన్ .మొండయ్య. తాజా.మాజీ .జెడ్పిటిసి. వంగల. తిరుపతిరెడ్డి మాజీ ఎంపీటీసీ . ఉరావి. సదానందం. మాజీ సర్పంచ్ సుజాత రమేష్ అయ్యప్ప భక్తులు మాజీ ప్రజా ప్రతినిధులు .తదితరులు. పాల్గొన్నారు.

సాయిరి మహేందర్

# బాధిత కుటుంబాలను పరామర్శించిన తొలి జిల్లా పరిషత్ చైర్మన్

**జగిత్యాల రూరల్, నవంబర్22**



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన అదిరవేణి రామవ్వ ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోగా 2025 నవంబర్22 శనివారంరోజున వారిని పరామర్శించి, సంబంధిత అధికారులతో మాట్లాడి నష్టపరిహారం త్వరగా ఇప్పించాలని అన్నారు.అలాగే జగిత్యాల రూరల్ మండలం పోలాస గ్రామానికి చెందిన ఆరే తిరుపతి హార్వెస్టర్ ప్రమాదవశాత్తు కాలిపోగా వారిని కూడా పరామర్శించి ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ వీరి వెంట జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి నాయకులు పొచమల్లు మల్లయ్య హరీష్ రంజిత్ మొగిలి రాజేష్ అఖిల్ సత్తన్న రమణ రాజేష్ తదితరులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**కథలాపూర్, నవంబర్ 22(ప్రజాజ్యోతి):**



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. కథలాపూర్ మండలం తాండ్రియాల గంగపుత్ర సంఘం భవనంలో అర్హులైన 40 మందికి రూ.40 లక్షల విలువ గల కల్యాణలక్ష్మి, 52 మందికి రూ. 18లక్షల 32 వేలు విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉన్నారు అనేదానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయమే నిదర్శనమన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాసంక్షేమం కొరకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంతకముందు గంభీర్పూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విగ్రహావిష్కరణ చేశారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, పీసీసీ తొట్ల అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, మాజీ సర్పంచి పోతూ సింధూజ శేఖర్, డైరెక్టర్ జవ్వాజి చౌదరి, ఉరుమల్ల కృష్ణాచారి, జంగ రంజిత్, అల్లకొండ లింగా గౌడ్, విజయ్, లింగారావు, న్యావనంది శేఖర్, కాంగ్రెస్ నాయకులు అధికారులు ఎమ్మార్వో వినోద్ కుమార్ ఉన్నారు.

# పేదల అభివృద్దే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**మేడిపల్లి మండల కేంద్రంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన విప్**

**మేడిపల్లి నవంబర్ 22 ప్రజాజ్యోతి**

ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..శనివారం భీమారం మండలం పసునూరూ గ్రామంలో 12 లక్షలతో నూతన అంగన్వాడీ భవనానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం గోవిందరాం గ్రామంలో భీమార మండల పరిధిలోని 6 లక్షల 80 వేల విలువ గల 21 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను,కొండాపూర్ గ్రామంలో మేడిపల్లి మండల పరిధిలోని 12 లక్షల 22 వేల విలువ గల 38 చెక్కులను లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు%పొరుమల్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ శివపంచయాతన హనుమాన్ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో విప్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.ఉచిత బస్సు సౌకర్యం ద్వారా సుమారు ఇప్పటి వరకు 200 కోట్లు ఉచిత ప్రయాణలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు.మొన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీ గెలుపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజల అండగా ఉన్నారనడానికి నిదర్శనం అన్నారు. ఉప ఎన్నికల్లో పోలైన ఓట్లలో 50 శాతం ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి



వచ్చాయని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రకటించారు.స్వంత ఇంటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళు మంజూరు చేస్తున్నామని, నియోజకవర్గంలో నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని, లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు.ఇళ్ల పట్టాలు పంపిణీ మేడిపల్లి మండలం కేంద్రంలో నిర్మాణం పూర్తి చేసుకున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు..లబ్ధిదారులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని నేడు ఇళ్ల పట్టాలు అందజెయాడ%శీ% పట్ల ప్రభుత్వ విప్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్, భీమవరం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు డైరెక్టర్ బలగం రాజేష్, అంగడి ఆనంద్, శ్రీనివాస్ రెడ్డి, రావు శ్రీనివాసరావు, జెలేందర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లపై దందా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**- పేదల హక్కులపై మోసం చేస్తే వదిలేది లేదు - కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్**

**మల్లాపూర్ నవంబర్ 22,ప్రజాజ్యోతి:**

ఇందిరమ్మ ఇళ్ల పేరుతో పేదలను మభ్యపెట్టి డబ్బులు డిమాండ్ చేసే వ్యక్తులను అస్సలు ఉపేక్షించబోమని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ హెచ్చరించారు.శనివారం మల్లాపూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 33 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోటాలో మంజూరైన ఇందిరమ్మ గృహాల ప్రొసీడింగ్స్ పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వ హక్కు,దాన్ని ఎవ్వరూ అమ్ముకోలేరని, లబ్దిదారుల దగ్గర నుండి డబ్బులు అడిగితే అక్కడికక్కడే రోకలిబండతో కొట్టండని,మిగతా బాధ్యత నాదే అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.పేదల కలలను డబ్బు దందాగా మార్చాలనుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే జైలుకెళ్లడానికి కూడా నేను సిద్ధమేనాని,ఈ మోసం జరగనివ్వను అని ఘాటుగా వ్యాఖ్యానించారు.ఎవరికీ డబ్బులు ఇవ్వకుండా జాగ్రత్తగా ఉండి ఒత్తిడి, బెదిరింపులు వస్తే నేరుగా




సంప్రదించండి అని తెలిపారు. పేదల ఇళ్లను అవినీతి బాట పట్టనివ్వం అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కాటిపల్లి ఆదిరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కదుర్క నర్సయ్య, దళిత రాజు,కోటగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పురాతన దేవాలయంలో జిల్లా జడ్జి ప్రత్యేక పూజలు

**మల్లాపూర్ నవంబర్ 22, ప్రజాజ్యోతి:**

శతసామ్రాజ్యాల చరిత్ర సాక్ష్యంగా నిలిచిన పురాతన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం విశేష ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామంలో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో భక్తి భావం మరింతగా అలుముకుంది.ఆమె రాగానే ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం గర్భగుడిలో స్వామివారికి ప్రత్యేక



పూజలు,అభిషేకాలు నిర్వహించి దేవస్థాన చరిత్ర,వైభవం వివరించారు.అనంతరం శాలువాతో సత్కరించి,ఆలయ ప్రతిమను స్మృతిగా బహుకరించారు.ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి యస్. నారాయణ,మెట్పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు,జూనియర్ సివిల్ జడ్జిలు నారం అరుణ్కుమార్,కాసుల్ల పావని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కథలాపూర్, నవంబర్ 22(ప్రజాజ్యోతి):**

కథలాపూర్ మండల కేంద్రంలోని 11 కేవీ సబ్స్టేషన్లో అత్యవసర మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ దివాకర్ రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సబ్జెస్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

**కథలాపూర్, నవంబర్ 22(ప్రజాజ్యోతి):**



కథలాపూర్ మండలంలోని అంబారిపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చింత శరణ్య 69వ రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ అండర్ 17 బాలికల విభాగంలో పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కిషన్ రావు తెలిపారు. ఇటీవల మెట్పల్లి మండలం వెల్లుల్లలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్లు, ఈ నెల 23 నుంచి 25 వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో జరుగనున్న రాష్ట్ర పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా శరణ్యను ప్రిన్సిపాల్ కిషన్ రావు, పాఠశాల అధ్యాపక బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు రాజేశ్, తల్లిదండ్రులు, గ్రామస్థులు, అభినందించారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు వల్లంపల్లి విద్యార్థిని ఎంపిక

**మేడిపల్లి నవంబర్ 22 (ప్రజాజ్యోతి)**



మేడిపల్లి మండలం వల్లంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని నల్లపు మహివర్షిణి రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు లక్ష్మణ్ తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి 69%ష్ట్ర ూా+ఖీ% గేమ్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి. రేపటి నుంచి మూడు రోజులపాటు యాదాద్రి భువనగిరిలో జరుగనున్న తెలంగాణ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననుందని తెలిపారు. మహి వర్షినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నర్సయ్య ,ఉపాధ్యాయులు,వల్లంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సమత నవీన్ రెడ్డి గ్రామ ప్రజలు అభినందించారు.

## ప్యాక్స్ పాలకవర్గం బాధ్యతలు స్వీకరణ

**కథలాపూర్, నవంబర్ 22(ప్రజాజ్యోతి):**



హైకోర్టు ఉత్తర్వులతో భూషణ్రావుపేట ప్యాక్స్ పాలకవర్గం బాధ్యతలను స్వీకరించారు. శనివారం కథలాపూర్ మండలం భూషణ్రావుపేట ప్యాక్స్ కార్యాలయంలో పాలకవర్గం సమావేశమై బాధ్యతలను స్వీకరించి పలు అంశాలపై చర్చించినట్లు చైర్మెన్ లోక బాపురెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మిట్టపల్లి లక్ష్మి గంగారెడ్డి, డైరెక్టర్లు గుండారపు గంగాధర్, క్యాతం అనంతరెడ్డి, ఆకుల నర్సయ్య, పంచిత శంకర్, లోక రాజారెడ్డి, మార్గం శ్రీనివాస్ తదితరులు సీఈవో ఉషాకోల అరుణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీగా శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ బాధ్యతలు స్వీకరణ

**జగిత్యాల క్రైమ్, నవంబర్ 22,ప్రజాజ్యోతి**



జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ గా శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ శనివారం రోజున జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ను కలిసి పూల మొక్కను ను అందజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల హోరాహోరీ

**గ్రామాల నుండి పట్టణాల వరకూ రాజకీయ మంటలు**

**షెడ్యూల్ ఎప్పుడైనా ప్రకటించే అవకాశం**

**పార్టీల వ్యూహాలు, ప్రజల అంచనాలు, ప్రభుత్వ ఏర్పాట్లు పూర్తి వేగంలో**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి )**
నవంబర్ 22: రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి ఉత్సాహం మరింత ఉరకలు వేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ గ్రామాల నుంచి నగరాల వరకూ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. శాసనసభ, లోక్‌సభ ఎన్నికలతో పోల్చితే స్థానిక ఎన్నికల్లో కనిపించే రాజకీయ చైతన్యం పూర్తి భిన్నం. ఎందుకంటే 'ఫేస్ టు ఫేస్' ఎన్నికలుగా పరిగణించే ఈ స్థానిక సంస్థల పోరాటంలో ప్రజలు అభ్యర్థులను ప్రత్యక్షంగా పరిశీలించి తీర్పు ఇస్తారు. అందుకే పార్టీలు కూడా అభ్యర్థుల ఎంపికను అత్యంత సున్నిత అంశంగా పరిగణిస్తూ వ్యూహాలు మార్చుకుంటున్నాయి.
టికెట్ల కోసం పోటీ పార్టీలలో అంతర్గత సమీకరణలు ఉధృతం పార్టీల్లో ఇప్పటికే టికెట్ల కోసం పోటీ గరిష్ఠ స్థాయికి చేరింది. గ్రామపంచాయతీలలో సర్పంచ్ పదవుల కోసం పలువురు ఉత్సాహం చూపిస్తుండగా,మున్సిపల్ వార్డుల్లో యువ నాయకులు ముందుకు వస్తున్నారు.అధికారపార్టీ లోపలే కాకుండా ప్రతిపక్ష పార్టీల్లో కూడా లోబంధాలు బహిరంగమవుతున్నాయి. టికెట్ రాకపోతే పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్న నాయకుల సంఖ్య కూడా పెరుగుతోంది.అలాగే స్థానిక ఎన్నికల్లో ప్రధానస్రవంతి రాజకీయాలకు దూరంగా ఉన్న స్వతంత్ర అభ్యర్థులు కూడా బలమైన పోటీదారులుగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

**అభివృద్ధి - సమస్యలు ఈసారికి ప్రధాన ఎజెండా**
ఈసారి స్థానిక ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన ధోరణి చూపుతున్నారు:
"అభివృద్ధి చేసిన వారికే ఓటు మాటలు చెప్పేవారికి కాదు."
ప్రజల ప్రధాన సమస్యలు: తాగునీరు, రోడ్ల పరిస్థితి, డ్రైనేజీ వ్యవస్థ, శానిటేషన్ లోపాలు, చెరువుల పునరుద్ధరణ, వీధి దీపాలకానీ, చెత్త నిర్వహణకానీ ఉన్న లోపాలు, పౌరసదుపాయాల లేమి, ఎన్నికల ముందు చాలా మంది ప్రజా ప్రతినిధులు అకస్మాత్తుగా గ్రామాల్ని సందర్శించడం ప్రారంభించగా, ప్రజలు మాత్రం "నాలుగేళ్లుగా కనిపించని వారు ఇప్పుడు ఎందుకు?" అని ప్రశ్నిస్తున్నారు. అభ్యర్థుల ప్రచారం ఇంటింటా పర్యటనలు–సోషల్ మీడియా క్యాంపెయిన్లు స్థానిక ఎన్నికల ప్రచారం ప్రత్యేకత ఇంటింటా పర్యటన.
సర్పంచ్‌లు నుండి కార్పొరేటర్‌ల వరకు అభ్యర్థులు ప్రతి ఓటరిని వ్యక్తిగతంగా కలవడానికి ప్రయత్నిస్తారు.

**ఇంకా:**
ఫేస్‌బుక్ లైవ్ మీటింగ్‌లు, వాట్సాప్ ప్రచార గుంపులు ఫ్లెక్సీలు, బేనర్లు, చిన్న చిన్న చర్చాగోష్ఠులు, ఈసారికి ఎక్కువగా కనిపిస్తున్నాయి. యువతను ఆకర్షించేందుకు అభ్యర్థులు తమ అభివృద్ధి దృశ్యధాన్ని వీడియోల రూపంలో సోషల్ మీడియాలో ప్రచురిస్తున్నారు. పోలింగ్ ఏర్పాట్లలో అధికార యంత్రాంగం ఫుల్ ఫోకస్ ఎన్నికల నోటిఫికేషన్ వస్తూనే ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ రెండు విభాగాలు అప్రమత్తత పెంచాయి. సున్నిత, అత్యంత సున్నిత కేంద్రాల గుర్తింపు బూత్‌ల పునర్వ్యవస్థీకరణ పోలింగ్ సిబ్బంది కేటాయింపు పోలీస్ బందోబస్తు ప్రణాళిక మద్యం, డబ్బు, బహుమతుల ప్రభావాన్ని అరికట్టే దిశగా ప్రత్యేక పర్యవేక్షణ
వంటి అంశాలపై అధికారులు వేగంగా పనిచేస్తున్నారు. ఈసారికి సీసీ కెమెరాల పర్యవేక్షణ, డ్రోన్ మానిటరింగ్ కూడా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.

**యువ ఓటర్ల పాత్ర కీలకం**
రాష్ట్రంలో గణనీయమైన సంఖ్యలో యువ ఓటర్లు నమోదు అయ్యారు. యువతలో రాజకీయ అవగాహన పెరిగింది. సమస్యలపై ప్రత్యక్షంగా అభ్యర్థులను ప్రశ్నించడం, సోషల్ మీడియాలో అభిప్రాయాలను వ్యక్తపరచడం, అభ్యర్థుల పనితీరును రేటింగ్ ఇవ్వడం వంటివి ఈసారి ఓటింగ్ విధానాన్ని ప్రభావితం చేయనున్నాయి. పార్టీలు కూడా యువతలో ప్రభావం ఉన్న సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లను ప్రచారంలో ప్రవేశపెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.
ఎన్నికల తర్వాత కూడా పాలనపై ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిచే నాయకులు: గ్రామాల అభివృద్ధి పనులు పట్టణాల్లో బడ్జెట్ కేటాయింపులు, ప్రాథమిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలు తదితర పనులపై నేరుగా ప్రభావం చూపుతారు. అందుకే ప్రజలు కూడా ఈసారికి అచూకీగా, బాధ్యతగా ఓటు వేసేందుకు సిద్ధమవుతున్నారు.

**ఒజ**
1. స్థానిక నాయకుల ప్రతిష్ఠ, 2. అభివృద్ధి పనుల అమలు స్థాయి, 3. పార్టీల స్థానిక స్థాయి బలాలు, 4. అంతర్గత గ్రూప్ రాజకీయాలు, 5. ప్రజలలో ప్రభుత్వంపై ఉన్న అభిప్రాయం, 6. గ్రామ–వార్డు రాజకీయ సమీకరణాలు, 7. మైనారిటీల, మహిళల, యువత ఓటు బ్యాంకు, ఈ అన్ని అంశాలు ఏ పార్టీకి ఊహించని విజయం లేదా అనుకోని ఓటమి తీసుకురావచ్చు.
మొత్తానికి ఈసారికి స్థానిక ఎన్నికలు అత్యంత హోరాహోరీ రాష్ట్ర రాజకీయాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడూ ఎంతో ప్రాధాన్యం కలిగి ఉంటాయి. ఈసారికి అవి మరింత హోరాహోరీగా, ఆసక్తికరంగా ఉండనున్నాయి. గ్రామాల నుంచి పట్టణాల వరకూ ప్రచారం, ఆరోపణలు%–%ప్రత్యారోపణలు, అభ్యర్థుల పర్యటనలు, పార్టీల వ్యూహాలు %ఖశ్రీశ్రీ% కలిసి ఎన్నికల వేడి రోజురోజుకూ పెరుగుతోంది.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా సంగీతం శ్రీనివాస్

**సిరిసిల్ల టౌన్ నవంబర్ 22 (ప్రజాజ్యోతి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా సంగీతం శ్రీనివాస్ ను శనివారం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎంపిక చేసినట్లు అధికారికంగా తెలిపింది. సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా, బీసీ నాయకుడిగా సంగీతం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో ఉంటు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగింది. సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా చురుకుగా పనిచేస్తున్న శ్రీనివాస్ కు గుర్తింపు ఉంది. పదవులను ఆశించకుండా కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. గతంలో శాసనసభ ఎన్నికలలో ఎమ్మెల్యే సీటు కోసం శ్రీనివాస్ ప్రయత్నం చేయడం



జరిగింది. పార్టీ అధిష్ఠానం సూచన మేరకు నిరుత్సాహ పడకుండా ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ రాకపోవడంతో పార్టీ ఆదేశాలను పాటిస్తూ అందరి మన్ననలు పొందారు. సంగీతం శ్రీనివాస్ సేవలను గుర్తించిన అధిష్ఠానం బీసీ వర్గానికి కూడా చెందడంతో ఎట్టకేలకు సంగీతం శ్రీనివాస్ కు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ప్రకటించింది. సంగీతం శ్రీనివాస్ ఎంపిక పట్ల జిల్లాలోని అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# తపస్ మండల కమిటీ ఎన్నిక

**కొడిమ్యాల,నవంబర్ 22,(ప్రజాజ్యోతి):**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం (తపస్) కొడిమ్యాల మండల నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఏనుగు ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అంకం రాజ గంగయ్య ఎన్నికయ్యారు.ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి గోనెపల్లి శ్రీనివాస్,పూడూర్ కాంప్లెక్స్ కన్వీనర్ వెంకటేశం వ్యవహరించారు. రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల వెంకటరమణరావు హాజరై మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలని అన్నారు.జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రావణి, సురేష్, కళ్యాణ్, రాజన్న,మండల బాధ్యులు మన్మధ రెడ్డి, భూపతి రెడ్డి మోహన చారి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యతో విషాదం

**- తండ్రి మరణం తండ్రి మరణం జీర్ణించుకోలేక మనోవేదనకు గురైన యువకుడు ప్రాణాలు తీసుకున్న ఘటన**

**కోరుట్ల,నవంబర్ 22 ప్రజాజ్యోతి**
కుటుంబాన్ని కుంగదీసే విషాద ఘటన కోరుట్లలో చోటుచేసుకుంది. ఆనంద్‌నగర్‌కు చెందిన సాంబారు అభిరామ్ (17) ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందాడు. గత మూడు సంవత్సరాలుగా తండ్రి మృతి మరిచిపోలేక మానసిక వేదనతో బాధపడుతూ వచ్చిన అభిరామ్ చివరకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడటం స్థానికులను కలచివేసింది.వివరాల్లోకి వెళ్తే%% %అభిరామ్ ప్రస్తుతం పిఆర్బిఎం కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. 2022 నవంబర్ 25న తన తండ్రి సాంబారు శ్యాంసుందర్ అయ్యప్ప దీక్షకు ముందు గంగ స్నానం కోసం మొగిలిపేట గంగకు వెళ్లారు. స్నానం చేస్తుండగా అభిరామ్ నీటిలో మునగగా, అతన్ని రక్షించిన తండ్రి శ్యాంసుందర్ అనంతరం తానే నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన నుంచి అభిరామ్ తీవ్ర మనోవేదనతో బాధపడుతూ వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

**- నిన్న రాత్రి నుండి కనిపించక,ఉదయం దారుణం**
నిన్న రాత్రి అభిరామ్ తన తల్లి సాంబారు శైలజ, అమ్మమ్మ సుశీలలతో కలిసి భోజనం చేసి నిద్రపోయాడు. ఉదయం 7 గంటల సమయంలో లేచిన శైలజ అభిరామ్ కనిపించకపోవడంతో మరో గదిలో వెతికింది. అక్కడ గదికి తాళం ఉండటంతో అనుమానం వచ్చి, పక్క సైడ్ షట్టర్ తెరిచి చూసేసరికి అభిరామ్ పాత బెడ్‌షీట్‌తో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతిచెందినట్లు గమనించారు.

**- తండ్రి మరణమే కారణం**
తన వల్లే తండ్రి చనిపోయాడని అనుకుని అభిరామ్ ఎప్పటి నుంచో తీవ్ర మానసిక వేదనలో ఉన్నాడు. గతంలో కూడా నిద్ర మాత్రలు తీసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించాడు అని మేనమామ పిల్లమరపు సురేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.అభిరామ్ మరణంపై ఎటువంటి అనుమానం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. సురేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన తో కోరుట్ల లో విషాద ఛాయలు నెలకొల్పింది.

# కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా గాజంగి నందయ్య నియామకం

**జగిత్యాల ప్రతినిధి, నవంబర్22,ప్రజాజ్యోతి**



జగిత్యాల రూరల్ మండలం పోలాస గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గాజంగి నందయ్య జగిత్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులయ్యారు , బిసి వర్గానికి చెందిన నందయ్య పోలాస గ్రామ సర్పంచ్ గా, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడుగా, ఎంపీటీసీగా పదవులు చేపట్టారు, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ప్రధాన అనుచరుడు కావడం విశేషం